




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 08-05-2025 పేజీలు: 19


# మది నిండుగా... అమ్మ పండుగ



● అంగరంగ వైభవంగా సిరిమాను సంబరం

2వ పేజీలో

# జాతీయ ఉత్తమ పంచాయతీ ఉసురు తీసారు



- తగరంపూడి అభివృద్ధికి కూటమి గ్రహణం
- మురుగుపోతున్న కోటి రూపాయల నిధులు
- జనసేన కూటమి నేతల కుళ్లు, కుతంత్రాలతో అభివృద్ధికి బ్రేక్
- సర్పంచ్ వైసీపీ కావడంతో కూటమి నేతల దబాయింపు
- చోద్యం చూస్తున్న జిల్లా కలెక్టర్


**అనకాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీగా గుర్తింపు పొందిన గ్రామానికి కూటమి నేతలు, జిల్లా అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన సర్పంచ్ ను అభినందించాల్సింది పోయి ఈసడించుకుంటున్నారు. ఏ అభివృద్ధి చూసి కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీ గా పురస్కారాన్ని అందించిందో సదరు గ్రామ అభివృద్ధి అంధకారంలో చిక్కుకుంది. మా గ్రామ అభివృద్ధిని కొందరు కూటమి నాయకులు అడ్డుకుంటున్నారు అని సదరు సర్పంచ్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా అతీగతీ లేదు. ఇందుకు కారణాలు ఏంటని పరిశీలిస్తే.... గ్రామ సర్పంచ్ వైసీపీ కి చెందిన వాడు కావడమే. రాష్ట్రానికి పేరు తీసుకువచ్చిన గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలనే ఇంగిత జ్ఞానం జిల్లా యంత్రాంగానికి లేకపోవడం విచారకరం. వివరాల్లోకి వెళితే...

తరువాయి 2లో

## గురుకులం విద్యార్థినులకు

# ఆరోగ్య శాఖ మంత్రి పరామర్శ

➪ మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యాధికారులకు ఆదేశాలు



2వ పేజీలో

# ఎల్‌ఆర్‌ఎస్ కు సన్నాహాలు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి 2025 జూన్ 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకొన్న మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అద్భుతమైన అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ - 2020 పథకంకి కొనసాగింపు ద్వారా కల్పించింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం ద్వారా చద్దబద్ధమైన భవన నిర్మాణ అనుమతులు పొందవచ్చని, లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించబడతాయని, భవిష్యత్తులో న్యాయబద్ధమైన లావాదేవీలు మరియు సులభతరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవచ్చని, అదేవిధంగా భవన నిర్మాణానికి సంబంధించి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం పొందవచ్చునని , కాబట్టి విధించిన గడువు తేదీ అక్టోబర్ 31, 2025 లోపు నిర్దేశిత దస్తావేజులు మరియు ఇతర పత్రాలతో స్వయంగా గాని లైసెన్స్ టెక్నికల్ పర్సన్ ద్వారా గానీ దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దీని నిమిత్తం వీఎంఆర్డీఏ ఆఫీస్ గ్రౌండ్ ఫ్లోర్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్టు చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

# రాష్ట్రంలో కాంవాన్‌ల సందడి మొదలు!



2 లో

◆ ఇక హోటల్ బుకింగ్‌లు అవసరం లేదు ◆ టూరిస్ట్ ప్రాంతాల సందర్శన కోసం ఇకపై కారవాన్ ◆ ప్రయాణం, వసతి, భోజనం అన్నీ కారవాన్‌లోనే ◆ ఇంటి ముంగిటకే రానున్న వాహనం

# మది నిండుగా.... అమ్మ పండుగ

**● అంగరంగ వైభవంగా సిరిమాను సంబరం**

**● పట్టణ పురవీధుల్లో ఊరేగిన పైడిమాంబ**

**విజయనగరం, అక్టోబర్ 7 , మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర కల్పవల్లి, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. లక్షలాది జనం జేజేలు పలుకుతుండగా, బెస్తవారి వల, అంజలి రథం, పాలధార, తెల్ల ఏనుగు ముందు నడవగా అమ్మవారు సిరిమాను రూపంలో మూడుసార్లు కోట వద్దకు వెళ్లి రాజ కుటుంబాన్ని, ఆశేష భక్త జనావళిని ఆశీర్వదించారు. ఈ వేడుకను భక్తజనం కనులారా తిలకించి పులకించారు. సంప్రదాయబద్ధంగా పూజారి బంటుపల్లి వెంకటరావు ఎనిమిదోసారి సిరిమానును అధిరోహించి భక్త జనాన్ని ఆశీర్వదించారు. కొన్ని విమర్శలు వ్యక్తమైనా అధికార యంత్రాంగం తీసుకున్న పటిష్ట చర్యల కారణంగా సిరిమానోత్సవం ప్రశాంతంగా పూర్తయింది.

గంట ఆలస్యంగా సిరిమాను మంగళవారం మధ్యాహ్నం సుమారు 4.15 గంటలకు సిరిమానోత్సంవం ప్రారంభమయ్యింది. 3.15 గంటలకు ప్రారంభమవుతుందని కలెక్టర్ ప్రకటించారు. కానీ వర్షం ఇతర కారణాలు వల్ల గంట ఆలస్యంగా ప్రారంభమైంది. అమ్మవారి గుడి నుంచి కోట వరకు మూడుసార్లు సిరిమాను తిరిగింది. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ పర్యవేక్షించారు. సుమారు 5.45 గంటలకు ఉత్సవం ముగిసింది.

**భారీగా తరలి వచ్చిన భక్తులు**

సినిమానోత్సవానికి భక్తులు లక్షల మంది గా తరలివచ్చారు. జిల్లాతో పాటు ఉమ్మడి శ్రీకాకుళం , విశాఖపట్నం, ఒడిస్సా రాష్ట్రాల నుంచి భక్తులు భక్తులు వచ్చి సినిమానోత్స వం తిలకించారు. అమ్మవారికి పళ్ళు పూజా సామాగ్రి సమర్పించుకున్నారు. హృదయం నుంచి వచ్చిన భక్తులు ముందుగా అమ్మవారి ఆలయంలో దర్శనం చేసుకుని సాయంత్రం వరకు వేచి ఉండి సినిమాను చూసి వెళ్ళడం విశేషం. అయితే పోలీసులు ఆంక్షలు కారణంగా భక్తులు కొంత ఇబ్బంది పడ్డారు. సినిమానోత్స వం మూడు గంటలకు ప్రారంభమవు తుందని అధికారులు ప్రకటించడంతో భక్తులు రాక ఉదయం నుంచి ప్రారంభ మైంది. అయితే సిరిమాను తిరిగే ప్రాంతానికి చాలా దూరంలో బారికేడ్లను పెట్టడంతో భక్తులు దూరం నుంచి నడిచి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. గతం కంటే 30 నుంచి 50 మీటర్లు దూరంలోనే భక్తులను ఆపేయడంతో సిరీమాను చూసేందుకు కూడా ఇబ్బంది పడ్డారు. ఈ విషయంలో మినహా అధికారు లు పటిష్ట చర్యలు తీసుకోవడంతో సిరీ మానోత్సవం విజయవంతంగా ముగిసింది.

**సిరిమాను వెంట భారీగా జనం**

సినిమానోత్సవం లోపట జనం ఎక్కువగా ఉండటంతో పలు విమర్శలు పెట్టమయ్యాయి. సిరిమాను తిరిగే ప్రాంతంలో అధికారులు, సిబ్బంది, మీడియాకు అనుమతి ఇచ్చారు. అయితే గతంలో ఎన్నడూ లేనంతగా బయట వ్యక్తులకు అనుమతి ఇచ్చేశారు. ప్రత్యేక టి షర్టులు వేసుకుని వందలమంది రావడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి.

**కూలిన బొత్స స్టేజ్**

సినిమానోత్సవం లో చిన్న అపశృతి చోటుచేసుకుంది. శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులు కూర్చున్న స్టేజి ఒక్కసారిగాకిందకు వూరుకుపోవడంతో అందరూ ఒక ఎస్సై కు ఒక పాపకు గాయాలయ్యాయి. కూలిన స్టేజ్ పైనే కూర్చొని బొత్స సినిమానోత్సవం తిలకించడం విశేషం. సినిమానోత్సవం లో బొత్స తిలకించి ప్రదేశంపై తీవ్ర చర్చ సాగింది. గత 30 ఏళ్లగా ఆయన డిసిసిబి వద్ద కూర్చొని సిరిమాను తిలకిస్తూ వస్తున్నారు. డిసిసిబి చైర్మన్గా కిమిడి నాగార్జున బాధ్యతలు చేపట్టడంతో ఈసారి బొత్స సత్యనారాయణకు చెక్ పెట్టారు. నాగార్జున అక్కడ కూర్చోవడంతో అధికారులు పాత కోఆర్పరేటివ్ బ్యాంకు దగ్గర ఏర్పాటు చేశారు. దీనిపైన విమర్శలు రాగా స్టేజ్ కూడా కుంగడంతో ఈ విషయం మరింత చర్చనీయాంశమైంది.

**తిలకించిన ప్రముఖులు**

ఈ కార్యక్రమాన్ని పూసపాటి వంశీయులు, మాన్సాస్ చైర్మెన్, గోవా గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు, రాజ కుటుంబీకులు కోట బురుజుపైనుంచి తిలకించారు. వీరితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, మార్కెట్ చైర్మన్ కర్రోతు బంగారురాజు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కోట పైనుంచే తిలకించారు.

# జాతీయ ఉత్తమ పంచాయతీ ఉసురు తీసారు



(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఉత్తమ పంచాయతీగా క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో రాష్ట్రపతి చేతుల మీదుగా దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్-2024 అవార్డు గత ఏడాది డిసెంబర్ 6వ తేదీన అనకాపల్లి మండలం, తగరంపూడి గ్రామానికి పురస్కారం దక్కింది. పంచాయతీని మరింత అభివృద్ధి చేయాలంటూ ఒక కోటి రూపాయల కేంద్ర నిధులను కూడా మంజూరు చేసారు. కాగా రాష్ట్రంలోని నాలుగు పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక అయ్యాయి. చిత్తూరు, కృష్ణా జిల్లాలు ఒక్కొక్కటి ఈ అవార్డులను కైవసం చేసుకోగా అనకాపల్లి జిల్లాలో మాత్రం నక్కపల్లి మండలం, న్యాయంపూడి గ్రామం కాగా మరొకటి అనకాపల్లి మండలం, తగరంపూడి. రెండు జాతీయ స్థాయి పురస్కారాలు దక్కడం అనకాపల్లి జిల్లాకు గర్వకారణం. కాగా రాష్ట్రంలోని మిగిలిన మూడు పంచాయతీల్లోను దాదాపు 80 శాతం వరకు అభివృద్ధి పనులు పూర్తికాగా అనకాపల్లి జిల్లాలోని తగరంపూడి గ్రామ పంచాయతీలో మాత్రం సదరు నిధులు నుంచి ఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనుల ఖర్చుకు నోచుకోలేదు. మరి అంతటి పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టిన పంచాయతీలను మరింత అభివృద్ధి పథంలో ఎందుకు నడిపించడంలేదు. గ్రామంలోని కొందరు కూటమి నాయకులు సైందవుల్లా అభివృద్ధికి అడ్డం పడడం, వీరికి జిల్లా అధికారులు వత్తాసు పలకడం గ్రామ ప్రజలకు శాపంగా మారిందని వైసీపీ వర్గాల ఆరోపణ. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని కేంద్రం మంజూరు చేసినా స్థానిక అధికార పార్టీ కూటమి నేతలు పనులకు అడ్డుగా నిలుస్తునట్లు సదరు సర్పంచ్ యాదగిరి అప్పారావు కూడా వాపోతున్నారు. కోటి రూపాయల కేంద్ర నిధులు వచ్చి 11 నెలలు కావస్తున్నా అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయడంలేదంటూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం వచ్చింది. గ్రామాలను రాజకీయాలను సస్యశ్యామలంగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకవైపు ప్రకటనలు చేస్తుంటే ఈ గ్రామంలో మాత్రం జనసేన పార్టీ నాయకులే అడ్డుతగులుతుండడం విశేషం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పంచాయతీ వ్యవస్థ కుదుట పడిందని, గ్రామాల్లో ప్రతీ సర్పంచ్ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇక్కడ మాత్రం సీన్ రివర్స్ లో కనిపిస్తుంది. కేవలం గ్రామస్థాయి నాయకులు ఈ అభివృద్ధిని అడ్డుకుంటుంటే జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏం చేస్తున్నారు ? జిల్లా కలెక్టర్ ఎందుకు చోద్యం చూస్తున్నారు ? కాగా జాతీయ స్థాయి లో ఉత్తమ పంచాయతీగా పురస్కారం అందుకున్న గ్రామం విషయంలో రాజకీయ జోక్యం చోటుచేసుకోవడం పట్ల అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముక్త కంఠంతో ఖండిస్తున్నాయి. ఇప్పటికైనా కూటమి నేతలు, జిల్లా అధికార యంత్రాంగం కళ్లు తెరుస్తుందా ? వేచిచూద్దాం.

# గురుకులం విద్యార్థినులకు ఆరోగ్య శాఖ మంత్రి పరామర్శ



**విశాఖపట్టణం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అస్వస్థత, అనారోగ్యానికి గురై కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థినులను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరామర్శించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ లతో కలిసి మంగళవారం మధ్యాహ్నం మంత్రి కేజీహెచ్ కు వెళ్లారు. క్యాజువాలిటీలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, భయపడవద్దని భరోసా ఇచ్చారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు 53 మంది చికిత్స నిమిత్తం కేజీహెచ్ కు రాగా మంగళవారం 13 మంది డిశ్చార్జి అయినట్లు మీడియాతో మాట్లాడుతూ మంత్రి వెల్లడించారు. పూర్తిస్థాయిలో నయమైన తర్వాత మిగిలిన వారిని ఒకటి, రెండు రోజుల్లో డిశ్చార్జి చేయిస్తామని చెప్పారు. కురుపాం ఘటనపై, అక్కడి పరిస్థితులపై విచారించేందుకు ఇప్పటికే అధికారుల బృందం వెల్లిందని మంత్రి గుర్తు చేశారు. ఆ నివేదికల ఆధారంగా భవిష్యత్తు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట కేజీహెచ్ సూపరింటెండెంట్, సీఎస్ఆర్ఎంవో, అడ్మినిస్ట్రేటర్, ఇతర వైద్యాధికారులు ఉన్నారు.

# రాష్ట్రంలో కారవాన్‌ల సందడి మొదలు!

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో మరో విప్లవాత్మక మార్పు రాబోతోంది. పర్యాటకుల ఇళ్ల వద్దకే చేరుకునే 'కారవాన్ పర్యాటక వాహనాలు' త్వరలో రాష్ట్రంలో దర్శనమివ్వనున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకులు తమ ఇళ్ల నుంచి నేరుగా సందర్శనీయ ప్రాంతాలకు సౌకర్యవంతంగా ప్రయాణించగలరు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న ఆలోచనకు అనుగుణంగా ప్రత్యేక కారవాన్ పాలసీని సిద్ధం చేస్తోంది.

**ఇంటి వద్దకే పర్యాటక సౌకర్యం:** ఇప్పటి వరకు పర్యాటకులు వసతి, ప్రయాణం కోసం వేర్వేరు ఏర్పాట్లు చేసుకోవాల్సి వచ్చేది. కానీ కారవాన్ వాహనాల ద్వారా ప్రయాణం, వసతి, భోజనం అన్నీ ఒకే చోట అందుబాటులోకి రానున్నాయి. ఇవి ఆధునిక సౌకర్యాలతో కూడిన "మొబైల్ హోమ్‌లు" వంటివి. పర్యాటకులు ఈ వాహనాలను బుక్ చేసుకుని, తమ ఇళ్ల వద్ద నుంచే అరకు, లంబసింగి, గండికోట, సూర్యలంక బీచ్, శ్రీశైలం, తిరుపతి వంటి ప్రాంతాలకు బయల్దేరవచ్చు.

**ప్రైవేట్ ఆపరేటర్లకు ప్రత్యేక రాయితీలు:**

కారవాన్ పాలసీ ప్రకారం, మొదటి 25 వాహనాలకు 100% లైఫ్‌టాక్స్ మినహాయింపు (రూ.3 లక్షల వరకు)తదుపరి 13 వాహనాలకు 50% మినహాయింపు (రూ.2 లక్షల వరకు)మరిన్ని 12 వాహనాలకు 25% మినహాయింపు (రూ.1 లక్ష వరకు)అదనంగా, ఏడేళ్లపాటు ఎస్‌జీఎస్‌టీ రీఫండ్ సౌకర్యం ఇవ్వనున్నారు. దీనితో ప్రైవేట్ ఆపరేటర్లు కారవాన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతారని అధికారులు భావిస్తున్నారు.

**రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి బలమైన అడుగు:**

ప్రస్తుతం రాష్ట్రంలో స్వదేశ్ దర్శన్ 2.0, సాస్కీ ప్రాజెక్టులు, డెస్టినేషన్ డెవలప్‌మెంట్ ప్రణాళికలు అమలులో ఉన్నాయి.గండికోట, గోదావరి ప్రాంతాల అభివృద్ధికి రూ.172.35 కోట్లు అరకు, లంబసింగి, సూర్యలంక బీచ్‌ల అభివృద్ధికి రూ.127.39 కోట్లు అహోబిలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు రూ.49.49 కోట్లు. ఈ ప్రాజెక్టుల పర్యాటక విలువను పెంచడానికి కారవాన్ వాహనాలు కీలక పాత్ర పోషించనున్నాయి

**వాహనాల్లో ప్రత్యేక సౌకర్యాలు:**

ఈ కారవాన్ వాహనాలు చిన్న బస్సు పరిమాణంలో ఉంటాయి.

2-6 మందికి సరిపడేలా రూపొందిస్తారు. పడకలు, డైనింగ్ ఏరియా

గ్యాస్ స్టవ్, ఇండక్షన్ కుక్కర్, ఫ్రిజ్, మైక్రోవేవ్ ఓవెన్ తాగునీటి ట్యాంక్, సింక్, బాత్‌రూమ్, టాయిలెట్, షవర్, వాష్‌బేసిన్, ఎయిర్ కండిషనర్, హీటర్, వై-ఫై, టెలివిజన్, జీపీఎస్ ట్రాకింగ్, అగ్నిమాపక పరికరాలు, ప్రాథమిక చికిత్స కిట్, అన్నీ కలిపి - ఒక చిన్న మొబైల్ హోటల్ లా ఈ వాహనాలు రూపుదిద్దుకుంటాయి.

**ప్రారంభ దశ మార్గాలు: మొదటగా కారవాన్‌లు నడిచే మార్గాలు ఇవి:**

విశాఖపట్నం - అరకు, విశాఖపట్నం - లంబసింగి, విజయవాడ - గండికోట, విజయవాడ - సూర్యలంక బీచ్, విజయవాడ - నాగార్జునసాగర్

విజయవాడ - శ్రీశైలం, విజయవాడ - తిరుపతి..ఈ మార్గాలలో కారవాన్ పర్యటనలు ప్రారంభమైతే రాష్ట్ర పర్యాటక రంగంలో కొత్త యుగం మొదలవుతుంది. ఇంటి వద్దకే వసతి సౌకర్యం కలిగిన ఈ కారవాన్లు రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలబెడుతాయి. కేరళ, గోవా, కర్ణాటక మాదిరిగానే, ఆంధ్రప్రదేశ్ కూడా ఇప్పుడు కారవాన్ టూరిజంలో చోటు సంపాదించనుంది.

# విద్యార్థినులను పరామర్శించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం ఏకలవ్య బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైె విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను వీఎంఆర్డీఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు పరామర్శించారు. బాధిత విద్యార్థినులతో ఆయన మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్యం గురించి కేజీహెచ్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థినిల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందించటం జరుగుతోందని చెప్పారు. అనంతరం చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఈ ఘటనపై ఇప్పటికే అధికారులు సమగ్ర విచారణ జరుపుతున్నారని తెలిపారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం లో విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై రాష్ట్ర మంత్రులు సైతం నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం సంక్షేమ వసతి గృహాల్లో కనీస సదుపాయాలు కల్పించలేదని, నాటి పాలకులు



కనబరిచిన నిరక్ష్యం కారణం గానే నేడు ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. పిల్లల బాగోగులు పట్టించుకొని నాటి పాలకులకు నేడు మాట్లాడే అర్హత లేదని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అరెటి ఉమామహేశ్వరరావు, టీ ఎన్ ఎస్ ఎఫ్ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు రతన్ కాంత్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏఐ ఏలుతుంది

**- సినీ నిర్మాణ వ్యయం తగ్గుతుంది - టెక్నాలజీతో కంపోజ్ చేసిన తొలి గీతాన్ని ఆవిష్కరించిన భీమిలి ఎమ్మెల్యే గంటా**




**విశాఖపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** రాబోయే రోజుల్లో సినీ పరిశ్రమను కృత్రిమ మేధ (ఏఐ) ఏలుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మొట్టమొదటి సారిగా ఏఐ టెక్నాలజీతో కంపోజ్ చేసి పాడిన హిందీ గీతాన్ని ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐతో సినిమా నిర్మాణ బడ్జెట్ తగ్గుతుందని పేర్కొన్నారు. గేయ రచయిత, సంగీత దర్శకుడు, గాయకుడు చేసే పనిని ఏఐ నిపుణుడు ఒక్కరే తక్కువ సమయంలో చేయగలగడం టెక్నాలజీ గొప్పతనమన్నారు. భవిష్యత్ లో ఏఐ సాయంతో పూర్తి స్థాయి సినిమాలు వస్తాయని చెప్పారు. ఏఐ రంగంలో లియో 9 వి.ఎఫ్.ఎక్స్. వ్యవస్థాపకుడు అడ్డూరి సునీల్ చరణ్ విజయాలు సాధించి విశాఖకు ఖ్యాతి తీసుకురావాలని ఆకాక్షించారు. ఏఐతో సినీ పరిశ్రమ సహా వ్యవసాయం, వైద్యం తదితర కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయని వెల్లడించారు. టెక్నాలజీని మంచికి వాడాలని, చెడుకు వాడితే అనేక జీవితాలు సర్వనాశనం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న పరిస్థితుల్లో ఏఐపై అవగాహన లేకపోతే విద్యావంతులు కూడా నిరక్షరాస్యులుగానే మిగిలిపోతారన్నారు. విజనరీ నాయకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఏఐ యూనివర్సిటీ, విశాఖలో డేటా సిటీ నెలకొల్పుతున్నారని వివరించారు. కార్యక్రమంలో బి.ఎస్. చంద్రశేఖర్, జె.శ్రీనివాస్, కోడిగుడ్ల సురేష్, పి.రాము, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 2 నెలల్లో దేవాదాయ భూముల సమస్య పరిష్కరిస్తా...!

**- వెంకటేశ్వర మెట్ట భూ భాదితులకు ఎమ్మెల్యే వంశీ హామీ**

**విశాఖపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** రెండు నెలల్లో దేవాదాయశాఖ భూముల సమస్య పరిష్కరిస్తానని విశాఖ దక్షిణ శాసనసభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. విశాఖ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వరమెట్ట సర్వే నెంబర్ లు 1261/1450 దేవాదాయశాఖ భాదితులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను కలిసి సుదీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా వంశీకృష్ణను శాలువాతో సత్కరించారు.అనంతరం విల్లూరి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వంద సంవత్సరాలుగా నివాసితులుగా ఉన్న తమ దేవాదాయశాఖ సమస్య పరిష్కారం కాలేదని ప్రస్తావించారని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అతిపెద్ద సమస్యగా ఉన్న 22ఏ ల్యాండ్ సమస్య తో ప్రజలకు బ్యాంకు లోన్ సదుపాయం కానీ, ఇళ్లకు మరమ్మత్తులు చేసుకునే అవకాశం లేదని ఎమ్మెల్యే వంశీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారన్నారు.విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలో సుమారు 20 ఎకరాలు భూమి ఎండోమెంట్ భూములుగా చిత్రీకరించి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తమ సమస్యను అసెంబ్లీలో, డిఆర్సి మీటింగ్ లో కూడా ఎమ్మెల్యే వంశి ప్రస్తావించారని అయినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి బ్యాంకు లోన్ సదుపాయం గానీ లేదా



వారి ఇళ్ళను రిపేరు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని సభ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.దేవాదాయ శాఖకు 20 ఎకరాల భూమి వేరొక చోట కేటాయించినట్లయితే ఎటువంటి అభ్యంతరం లేదని ఎండోమెంట్ అధికారులు చెప్పిన సంగతి కూడా సభ దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు.ఎమ్మెల్యే వంశీ సారధ్యంలో త్వరలోనే తమ సమస్య పరిష్కారమవుతుందని ఘాడంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.తమసమస్య పరిష్కరానికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు విల్లూరి డాక్టర్ చక్రవర్తి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజీవీఎంసీ 33వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి. శ్రీ వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి శెట్టి శ్రీను,హానర్బల్ ప్రెసిడెంట్ శరగడం మోహన్రావు,హౌస్ వెల్ఫేర్ సభ్యులు కోరుబిల్లి దేవరాజ్ ప్రసాద్, పీల రవి,పెంటకోట వెంకట గణేష్ అప్పారావు,సింగంపల్లి మాధవి,పొట్నూరు మీనాక్షి,ఆర్ అరుణ,గందా సత్య,యశోద,బొడ్డేటి బిందు,బూబమ్మ,కిల్లో సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# జీఎంసీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**విశాఖపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** సంస్కృత సాహిత్యంలో పేరనిక గల మహాకవి వాల్మీకి అని, ఆదికవిగా ,మహా జ్ఞానిగా , సంస్కృతంలో రామాయణ మహా కావ్యాన్ని రచించిన మహనీయుడని, మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అన్నారు. ఆయన మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసి అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ఇతర అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలో అదనపు కమిషనర్ జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు తో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరాముని కథను చెప్పే సంస్కృత ఇతిహాసం, రామాయణాన్ని రచించి ఈ ప్రపంచానికి అందించిన మహా కవి వాల్మీకి అని , అవి హిందూ మతంలో మరియు దక్షిణాసియా సాహిత్యంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన గ్రంథాలని , ఆదికవిగా శ్లోకం అనే ప్రక్రియను కనుగొన్న మహా ప్రసిద్ధుడని , ప్రపంచంలో అందరూ రామాయణ గ్రంధాన్ని వాల్మీకి రామాయణంగా పిలుచుకుంటామని గుర్తు చేస్తూ వాల్మీకి జీవిత జీవిత ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, పరిపాలన విభాగాధికారి అప్పలనాయుడు, పర్యవేక్షకులు శ్రీనివాస్, రియాజ్, జివిఎంసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ చాప్టర్ పి.ఆర్.ఎస్.ఐ చైర్మన్ గా నరసింహాం




**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హెచ్ పి సి ఎల్ విశాఖ రిఫైనరీ లో పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న ఎం. కె.వి.ఎల్. నరసింహం విశాఖ చాప్టర్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన పిఆర్ఎస్ఐ వార్షిక సర్వసభ్యసమావేశంలో ఎం.కె.వి.ఎల్. నరసింహం పి.ఆర్.ఎస్.ఐ విశాఖ శాఖ వైస్ చైర్మన్ గా ను శంకర్ పౌండేషన్ సంస్థ ప్రజా సంబంధాల అధికారి బంగారు రాజు కార్యదర్శిగా, విశాఖ డైరీ ప్రజా సంబంధాల అధికారి ఏ. గోవిందరావు కోశాధికారిగాను. కార్యవర్గ సభ్యులుగా ఎస్.శ్రీనివాసరావు ఎన్. నాగేశ్వరరావు, ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా డిసిఐ విశ్రాంత అధికారి ఏ.ఆర్.ఎస్.ఐ సీనియర్ సభ్యుడు కె. రామారావు ఎన్నికయిన అభ్యర్థులను ప్రకటించారు. కాగా 1958లో స్థాపించబడిన పి.ఆర్.ఎస్.ఐ. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో విధులు నిర్వహిస్తున్న ప్రజా సంబంధాల అధికారుల వృత్తినిపుణుల జాతీయ సంస్థగా విస్తరించింది. వివిధ రాష్ట్రాలలో 30 ప్రాంతీయ శాఖలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్, మల్టీనేషనల్ కంపెనీలు, విద్యా సంస్థల నుండి 3000కి పైగా సభ్యులు కలిగిన ఈ సంస్థ నెల నెలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుంది. పి.ఆర్.ఎస్.ఐ.విశాఖ ఛాప్టర్ గడచిన 25 సంవత్సరాలుగా క్రియాశీలకంగా కొనసాగుతూ అనేక జాతీయ గుర్తింపులు పొందింది. పబ్లిక్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, సెమినార్లు, చర్చలు నిర్వహించడంలో ముందుంది. నూతన చైర్మన్ ఎం.కె.వి.ఎల్. నరసింహం మాట్లాడుతూ, తన బృందం రాబోయే రెండేళ్లలో జాతీయ,రాష్ట్ర స్థాయి సెమినార్లు, ప్రజా అవగాహన కార్యక్రమాలపై దృష్టి సారిస్తామని, పి.ఆర్.ఎస్.ఐ. నేషనల్ కౌన్సిల్ మీటింగ్‌ను విశాఖపట్నంలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

# ఘనంగా బంగారమ్మ తల్లి పండుగ



**పద్మనాభం, అక్టోబర్ 07, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో మంగళవారం ఎంతో ఘనం గా శ్రీ బంగారమ్మ తల్లి పండుగను గ్రామ ప్రజలందరూ జరుపుకున్నారు. సుంకరి వారి కుటుంబాల ఆధ్వర్యంలో శ్రీ బంగారమ్మ తల్లి పండుగను ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించటం ఆనవాయితీ మంగళవారం పండుగను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామస్తులంతా ఏకమై అమ్మవారికి పసుపు, కుంకాలు సమర్పించి, మ్రొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం సాయంకాలం కృష్ణాపురం వీధుల లో డీజేలు పెట్టి, కోలాటం, తప్పిట గుళ్ళు అమ్మ వారి పండుగను ఎంతో ఘనంగా నిర్వహించారు.




## జిజే కాలేజీలో జీఎస్టీ 2.0పై అవగాహన ర్యాలీ



**బాడంగి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాడంగిలో మంగళవారం జీఎస్టీ 2.0పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జీఎస్టీ (వస్తు సేవల పన్ను) యొక్క ప్రాముఖ్యత, విధానం మరియు ప్రయోజనాలపై విశదీకరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. టు యూనిట్ కార్యక్రమాధికారి డి.సూర్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "జీఎస్టీ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఒక సమగ్ర పన్ను వ్యవస్థ. దీని అవగాహన యువతలో పెంపొందాలి" అన్నారు. కళాశాల అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. స్వచ్ఛందసేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిమాను తిలకించిన డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** విజయనగరం ప్రజల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి సిరిమాను డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, సీఈఓ చిప్పాడ ఉమామహేశ్వరరావు తిలకించారు. వీరితోపాటు పిఎ సిఎస్ అధ్యక్షులు, డీసీసీబీ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తిలకించారు.

## బోసిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు



**పూసపాటిరేగ, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు మంగళవారం వెలవెలబోయాయి.. విజయనగరం పైడితల్లమ్మ సిరిమానోత్సవ పర్వదినం కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటికీ నామమాత్రంగా ఒకరిద్దరూ వచ్చి వారు కూడా మధ్యాహ్నంకే సినిమానోత్సవం తిలకించేందుకు వెళ్లిపోయారు. మండల పరిషత్ ప్రభుత్వ కార్యాలయంతో పాటు తాసిల్దార్ కార్యాలయం కూడా ఒక్కొక్కరితోనే నడిచింది. మండల వ్యవసాయ కార్యాలయం తో పాటు గృహ నిర్మాణ శాఖ కార్యాలయం పూర్తిగా తలుపులే తలుపులే తెరవని పరిస్థితి నెలకొంది. దీనితో పలు కార్యాలయాలకు వివిధ పనుల మీద వచ్చిన వారు ఆ శాఖ అధికారులు లేకపోవడంతో ఈసురో అంటూ తిరుగు ముఖం పట్టాల్సి వచ్చింది.

## సారిపల్లిలో వైభవంగా పైడితల్లి అమ్మవారి జాతర



**నెల్లిమర్ల, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మండలంలోని సారిపల్లిలో పైడితల్లి అమ్మవారి జాతర మంగ ళవారం వైభవంగా నిర్వహించారు. పూజారి కిలారి సతీష్, గ్రామ పెద్దలు, భక్తులు గ్రామ పురవీధుల్లో గటాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ప్రతి ఏడాది విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర రోజు ఇక్కడ ఈ పండగ జరుపు కోవడం ఆనవాయితీగా వస్తోంది.

# సిరిమాను దర్శనం పుణ్యప్రదం





**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 7: మేజర్ న్యూస్ :** విజయనగరం మహారాజుల గారాల ఆడబిడ్డ, ఉత్తరాంధ్ర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న విజయనగరం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి సిరిమాను దర్శనాన్ని భక్తులు పుణ్యప్రదంగా భావిస్తారు. దీనిలో భాగంగానే సిరిమానుగా మలిచే చెట్టుకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. నగరంలోని ఆలయ ప్రధాన పూజారి బంటు పల్లి వెంకటరావు నివాసం ఉంటున్న హుకుం పేటలో అమ్మవారి ఇరుసు, సిరిమాను తయారు చేసే ప్రక్రియను చేపట్టారు. సిరిమాను తయారు చేస్తున్న సమయంలోనే వందలాదిమంది భక్తులు సిరిమాను చెట్టుకు పూజలు చేసి, చీర,రవిక, పసుపు, కుంకుమలు సమర్పించుకుంటారు. సిరిమాను జాతరకు వెళ్లలేని వారు హుకుంపేటలో సినిమాకు పూజలు చేస్తారు.





## సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి న్యాయవ్యవస్థపై దాడి




**బొబ్బిలి, అక్టోబర్ 07: మేజర్ న్యూస్ :** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి మన న్యాయవ్యవస్థపై, రాజ్యాంగ స్ఫూర్తి పై జరిగిన దాడిగా భావించాలని కారుణ్య ఫౌండేషన్ మరియు రోటరీ జిల్లా ఛైర్మన్ జెసి రాజు అన్నారు. మంగళవారం ఆయన పాత్రి కేయులతో మాట్లాడుతూ సిజెఐ పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. అలాంటి విద్వేష చర్యలకు మనదేశంలో స్థానం లేదని అన్నారు. ప్రతిభారతీయుడు ఈ చర్యను ఖండించాలన్నారు సుప్రీంకోర్ట్‌లో షూ విసిరిన న్యాయవాది చర్యను తేలికగా తీసుకో కూడదని, ఈ సంఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని నిందితుడు,తన వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో సి జె ఐ కక్ష చర్యలకు పోకుండా ఆయన ప్రదర్శించిన మానవత్వం,విలువలు న్యాయవ్యవస్థ పై ఉన్న దృఢత్వం ప్రశంసనీయం అని అన్నారు.

## గ్రామాల్లో గ్రామసభలు-అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం



**బాడంగి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆకులకట్ట, ఆనవరం, తదితర గ్రామాల్లో మంగళవారం ఆయా గ్రామపంచాయతీల్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల గుర్తింపు మరియు అంచనాలు సిద్ధం చేయుటకు గ్రామసభలును ఆయా గ్రామాల సర్పంచ్‌ఋూ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శిలు, ఏపీఓ కె. సాయిరాం టిఎ, వేతన ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీవో సాయిరాం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి సంబంధించిన నూతన విధి విధానాలను వివరిస్తూ చేసిన మార్గదర్శకాలు గ్రామస్థులకు వివరించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ప్రజల సూచనలను స్వీకరించి, పారదర్శకంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్లు సూచించారు ఈ కార్యక్రమంలో ఆకులకట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ యు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం



శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన తేదీలు

| | |
|---|---|
| తే. 06-10-2025 దీ | తొలేళ్ళ ఉత్సవము |
| తే. 07-10-2025 దీ | సిరిమాను ఉత్సవము |
| తే. 14-10-2025 దీ | తెప్పోత్సవము |
| తే. 21-10-2025 దీ | ఉయ్యాలకంబాల ఉత్సవము |
| తే. 22-10-2025 దీ | చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనంగుడి వద్ద) |

శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒక రోజున | 2 మందికి అన్నదానం |
| 4. రూ. 200/- లు చెల్లించి వారములో ఒక రోజున | 4 మందికి అన్నదానం |
| 5. రూ. 100/- లు చెల్లించి వారములో ఒక రోజున | 2 మందికి అన్నదానం |

[illegible] శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం విజయనగరం [illegible] 35812200022986, IFSC Code - CNRB 0013581, [illegible]
[illegible] రూ. 5,116/- [illegible] 10 [illegible]
[illegible] aptemples.ap.gov.in [illegible] HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 [illegible] శ్రీ పైడితల్లి అమ్మవారి [illegible]
[illegible] aptemples.ap.gov.in [illegible] Union Bank A/cNo. 060910100027235 IFSC Code: UBIN 0806099 [illegible]
[illegible] aptemples.ap.gov.in [illegible] HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 [illegible]

[illegible]

[illegible]

# వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై కలెక్టర్ పకడ్బందీ చర్యలు

### పంట నష్టంపై తక్షణ నివేదికకు ఆదేశం

**శ్రీకాకుళం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారోగ్యంపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక దృష్టి సారించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, డయేరియా కేసులను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడా నీరు నిలువకుండా చూడాలని, కాలువల శుభ్రపరిచే పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి కలెక్టర్ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులతో వివిధ శాఖల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.




### ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత

ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, తాగునీటి నమూనాలను త్వరితగతిన పరీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలతో నీరు నిలువ ఉన్న దృష్ట్యా, రానున్న వారం రోజుల పాటు ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చేతి శుభ్రత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై సంపూర్ణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలోని 159 హాస్టల్స్‌ను తనిఖీ చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

### పంట నష్టంపై నివేదికకు ఆదేశం

భారీ వర్షాల కారణంగా జిల్లాలో 16 మండలాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా సంతబొమ్మాళిలో 400 హెక్టార్లు, పాతపట్నంలో 250 హెక్టార్లు, కొత్తూరు, హిరమండలంలో 100 హెక్టార్ల చొప్పున నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. ధాన్యం మొలకెత్తడం, ధాన్యం పొట్టు దశలో నీరు చేరడం, పూత వాష్ ఔట్ అవ్వడం వంటి నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పంట నష్టంపై తక్షణమే ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. పంట నమోదు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరిపాలన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ, ప్రతి అధికారి ప్రజా సానుకూల దృక్పథంతో క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, ప్రజా సేవల్లో ఫలితాలు కన్పించేలా పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించాలన్నారు. అరసవల్లి దేవస్థానం భక్తులకు అందించిన సేవల్లో ఈ వారం రాష్ట్రంలో ప్రథమ స్థానం లభించడం పట్ల కలెక్టర్ అభినందించారు. ఇంజినీరింగ్ పనుల్లో పూర్తయిన వాటికి బిల్లులు పెండింగ్ లో ఉంచితే సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులంతా ఐ గాట్ కర్మయోగి కోర్సులను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

### జీఎస్టీ ప్రచారం

ఇంటింటికీ జీఎస్టీ ఫలాలపై ప్రచారంలో పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ టీమ్, ఎస్‌హెచ్‌జీలు, వీఓలు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ, నిత్యావసర వస్తువులపై వినియోగదారులకు లభించే విలువను వివరించాలని సూచించారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న జీఎస్టీ ఉత్సవాల్లో లోటుపాట్లు లేకుండా చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా సేవల నాణ్యతను పెంచడమే తమ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి, ఇతర శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులు అర్పించిన

### : జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు



**శ్రీకాకుళం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముందుగా జ్యోతి వెలిగించిన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాణ రచయితలను భగవత్ సమానులుగా కొలుస్తారన్నారు. భగవంతుడే వాల్మీకిమహర్షిగాను (బ్రహ్మ), వేదవ్యాసుడు (శ్రీ మహావిష్ణువు) గాను జన్మించి పురాణములను రచించినారని, అవి విశ్వమానవ సౌభ్రాతత్వమును చాటుతాయని నమ్ముతారని వివరించారు. భారతదేశంలో పురాణంలను అనగా జరిగిపోయిన వాస్తవాలను (చరిత్రలను) కాలక్షేపానికో, పుణ్యానికో చదవటము, వినటము అలవాటుగా వస్తోంది. పురాణాలంటే భారతీయులకు అత్యంత విశ్వాసమని చెప్పారు. పురాణాలలోని వ్యక్తుల జీవితకథలను, అందులోని నీతి, నిజాయతీలను, సంఘటనలను నిజమనే నమ్ముతారన్నారు. రామాయణంపై ఆయన సుదీర్ఘంగా వివరించారు. బిసి సంఘం నాయకులు ప్రగడ వెంకన్న మాట్లాడారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తో పాటు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, బిసి సంఘ నాయకులు ఉన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో డి. సత్యనారాయణ, సెట్విస్ సిఈఓ అప్పలనాయుడు, పిజిఆర్ఎస్ సూపరింటెండెంట్ ప్రవళిక, బిసి కుల సంఘ నాయకులు ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం, శ్రీకాకుళం పి. సురేష్ సింగ్, ఘనపతి ఆచారి, కలెక్టరేట్ ఆయా విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతాల గ్రామాలకు వరద కట్టలే ప్రధాన సమస్య

### - భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం



**కొత్తూరు, అక్టోబర్ 07, మేజర్‌న్యూస్:** వంశధార నది తీర ప్రాంతాల గ్రామాలరక్షణకు వరద కట్టలు లేకపోవడమే ప్రధాన సమస్య అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. ఆయన "సూర్య " తో మాట్లాడుతూ వంశధార కు 1.50లక్షలు క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినప్పుడే పాతపట్నం నియోజకవర్గం లో కొత్తూరు, హిరమండలం, యల్ యన్ పేట మండలాలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని, ఇంకా వరద ఉధృతి పెరిగి ఉంటే భారీ నష్టం జరిగి ఉండేదని అన్నారు.తాను వరద ప్రాంతాల్లో పర్యటించేటప్పుడు వరద గట్లు లేకపోవడమే ఇంత నష్టం జరిగిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారని సిరిపురం అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం, వారి అభివృద్ధి కోసం కృషి చేయాల్సినబాధ్యత ప్రజాప్రతినిధులు, పాలకుల పై ఉందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. వంశధార కు%అ% కరకట్టలు లేకపోవడం వలన ఇంత నష్టం జరిగిందన్న అభిప్రాయం వెలిబుచ్చారు.కరకట్టలు సాధన కోసం రైతుల భాగస్వామ్యం తో జెఎసి ఏర్పాటు చేయాలన్నారు. తుపాన్ కు వచ్చిన వరదలకు ఒక ప్రక్క ఖరీఫ్ వరి నీట మునిగిపోగా మరోప్రక్క పెనుగాలులకు మొక్కజొన్న, ప్రత్తి , అరటి వంటి వాణిజ్య పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ,నష్ట పోయిన పంటలకు పరిష్కారం చూపి పరి హారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గొట్టా బేరేజ్ రిజర్వాయర్ కు పెను ప్రమాదం తప్పిందన్నారు.ఇరిగేషన్ అధికా రులకు ముందు చూపు లేకపోవడం వల్ల తుంగతంపర వద్ద రిజర్వాయర్ కోతకు గురైందని అన్నారు. గొట్టా బేరేజ్ గట్లు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వంశధార కరకట్టలు విషయం లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని అన్నారు.




## వైసీపీ ప్రభుత్వంలోనే మత్స్యకారులకు పెద్దపీట

### - యువ నాయకుడు డాక్టర్ ధర్మాన్న కృష్ణ చైతన్య



**పోలాకి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం గుల్లవానిపేట - గుప్పిడి పేట - కొత్తరేవు క్లస్టర్ పరిధి గుల్లవానిపేట మత్స్యకార సంక్షేమ భవనం లో ఏర్పాటు చేసిన కార్యకర్తలతో కృష్ణచైతన్య కార్యక్రమం లో పాల్గొన్న యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల సంక్షేమనికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు , 2029 లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని కోరారు , రానున్న తన ప్రభుత్వంలో గ్రామ కమిటీలే కీలకమని , వాళ్ళ ద్వారానే పరిపాలన సాగుతుందని అన్నారు . ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, రాష్ట్ర యువజన కార్యదర్శి చింతు రాఘవ, మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు సర్పంచ్లు వారధి మోహనరావు , నందుపల్లి పైడితాత, ఎంపిటిసి తులే పైడమ్మ మండల ఉప అధ్యక్షులు రావాడ అప్పన్నరాజు, చింతు రామక్రిష్ణ, గుంటు గణేష్ , మిత్తన శ్రీనివాస్ , అల్ల శ్రీనివాస్ , ఆబోతుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండియూ ఆపరేటర్స్ సమస్యల వినతి

### - ఎండియూ ఆపరేటర్స్ ను రోడ్డున పడేయటం బాధాకరం.

### - ఎండియూ ఆపరేటర్స్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు.సూర్యనారాయణ



**శ్రీకాకుళం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ఎండియూ ఆపరేటర్స్ ను రోడ్డున పడేయటం బాధాకరమని, ఎండియూ ఆపరేటర్స్ అధ్యక్షులు రౌతు.సూర్యనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జూన్ నెల నుండి ఎండియు వ్యవస్థ రద్దు చేస్తూ మా వెహికల్ సంబంధించి క్లియరెన్స్ ఇస్తామని తెలియజేస్తూ ప్రకటించడం జరిగిందని, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఎండియు వ్యవస్థను తొలగిస్తూ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9260 కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికీ ఐదు మాసాలు కావస్తున్నా, మా వెహికల్ యొక్క క్లియరెన్స్ చేయడం జరగలేదని, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ కి సంబంధించి మొబైల్ క్యాంటీన్ గా ఉన్న మా వెహికల్ను గూడ్స్ క్యారియర్ గా మార్చి పెనాల్టీ మినహాయించి ఫిట్నెస్ చేయించుకునే విధంగా అవకాశం కల్పిస్తామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ సర్క్యులర్ రిలీజ్ చేసినప్పటికీ, ఎటువంటి కార్యచరణ నిర్వహించడం జరగలేదని, 5 నెలలుగా మా వెహికల్స్ ని ఏ పనికి ఉపయోగించుకోకుండా మాకు ఉపాధి లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా యందు దయవుంచి ఉపాధి కోల్పోయిన ఎండియు ఆపరేటర్స్ నీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వారు ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే మా వెహికల్ యొక్క క్లియరెన్స్ చేస్తూ ఎటువంటి పెనాల్టీ లేకుండా వెహికల్ ఫిట్నెస్ చేయించుకున్న విధంగా సర్క్యులర్ రిలీజ్ చేస్తూ, మా వెహికల్స్ ని మేము వినియోగించుకునే విధంగా చేయాలని వినతి పత్రాన్ని రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని కోరగా, సానుకూలంగా స్పందించిన ఆయన, ప్రభుత్వంతో మాట్లాడి మీ సమస్యకు పరిస్కారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండియూ ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని

# తీవ్రంగా ఖండించిన దుమ్మెద అప్పలసూరి



**అనందపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై అక్టోబర్ 6న చోటుచేసుకున్న దాడిని డివిజినల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమ్మెద అప్పలసూరి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యంలో అత్యున్నత స్థానం కలిగిన న్యాయవ్యవస్థపై, అలాగే రాజ్యాంగ విలువలపై దాడిగా పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. అప్పలసూరి మాట్లాడుతూ "న్యాయం, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ ఆశయాలను పరిరక్షించడంలో న్యాయమూర్తులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలనుంచి అత్యున్నత స్థానాన్ని అధిరోహించిన జస్టిస్ గవాయి గారిపై ఇలాంటి దాడి జరగడం కేవలం వ్యక్తిగత దాడి కాదుబీ ఇది న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య" అని పేర్కొన్నారు. న్యాయస్థానం లోపలే న్యాయమూర్తిపై నిరసన వ్యక్తం చేయడం అత్యంత హేయమైన, క్రమశిక్షణారాహిత్యమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి చర్యలకు ఎక్కడా స్థానం ఉండకూడదని, ప్రతి పౌరుడు దీనిని ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. "ఈ క్లిష్ట సమయంలో జస్టిస్ గవాయి గారు ప్రదర్శించిన నిర్మలమైన, ప్రశాంతమైన వైఖరి ఆయన న్యాయనిబద్ధతకు నిదర్శనం. ఆయన సంయమనాన్ని నేను అభినందిస్తున్నాను" అని అన్నారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలోని న్యాయమూర్తుల భద్రతను మరింత బలోపేతం చేయాలని అప్పలసూరి డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థ గౌరవం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం తాను ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తానని తెలిపారు.

## సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్ కార్యక్రమం



**పద్మనాభం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్ కార్యక్రమం గురించి విద్యార్థినులకు ఎంపీడీవో కె రూపేష్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కె రూపేష్, ఎంఈఓ రమణ విద్యార్థినులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువతకు భవిష్యత్తు

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బొండా జగన్నాథం



**గాజువాక, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 86, 87వ వార్డ్ పరిధిలో వార్డు ప్రైమర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతకు క్రీడలతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, డీవీ అప్పారావు, ప్రగడ దానయ్య, పావడ రమణమూర్తి, డివి సూరిబాబు. ద్రోణద్రి అప్పలనాయుడు, కడుపుట్ల శ్రీను, బొడ్డా సన్యాసి, ఆదినారాయణ కే గండేపల్లి మురళి. ఆర్గనైజర్స్ కాండ్రేగుల దణేష్. శరపనశెట్టి కేశవ్. మల్ల మధు. బొడ్డేటి భరత్. ఆళ్ల ప్రసాద్. రామ్ రెడ్డి. క్రీడాకారులు. అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి తత్త్వవిదానంద సరస్వతికి ఆధ్యాత్మిక శాస్త్రవేత్త అవార్డు



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అమెరికాలోని పెన్సిల్వేనియాలోని ఆర్ష విద్యా గురుకులం ఉపాధ్యక్షుడు ఆచార్య మహామహోపాధ్యాయ స్వామి తత్త్వవిదానంద సరస్వతికి డీన్ వాన్ లెవెన్ పీస్ స్టడీస్ సెంటర్ ప్రతిష్టాత్మకమైన ఆధ్యాత్మిక శాస్త్రవేత్త అవార్డును అందించింది. ఈ సందర్భంగా, ఆంధ్రా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ప్రఖ్యాత వేదాంత పండితుడు, ఆధ్యాత్మిక గురువు స్వామి తత్త్వవిదానంద సరస్వతి, అంతర్గత శాంతి అనే అంశంపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేశారు. ఉపనిషత్తులు వేదాంత తత్వశాస్త్రం యొక్క ప్రాచీన జ్ఞానం నుండి ఉద్భవించి, నేటి వేగవంతమైన ప్రపంచంలో స్వీయ-అవగాహన అంతర్గత సామరస్యం యొక్క అవసరాన్ని ఆయన చెప్పారు. ఈ అవార్డును కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ. నరసింహారావు డీన్ వాన్ లెవెన్ పీస్ స్టడీస్ సెంటర్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఆధ్యాత్మిక ఔత్సాహికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ భారతదేశం విదేశాలలో ఆధ్యాత్మిక విద్య శాంతి అధ్యయనాలకు స్వామి తత్త్వవిదానంద చేసిన గణనీయమైన కృషిని ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా శృతి సారణి, వెన్నెలకంటి గాయత్రి, రోడ్రస్ మణి శంకర్, డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్. సాఫ్ట్ స్కిల్స్ పై రచించిన ఆత్మా రామ పుస్తకాన్ని స్వామి తత్వ విదానంద సరస్వతి ఆవిష్కరించారు. స్వామి తత్త్వవిదానంద సరస్వతి ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి. ఆయన కెమిస్ట్రీ మరియు సంస్కృతం లో ఆంధ్రా యూనివర్సిటీ నుండి పి జీ కోర్స్ లు 1972 లో పూర్తి చేసారు.

# అనుమతులు లేని మందు గుండు దుకాణాలపై పోలీసులు మెరుపు దాడులు




**ఆనందపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అక్రమంగా నిల్వచేసి ఎటువంటి అనుమతులు లేని మందు గుండు సామాగ్రి భద్రపరిచిన వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసు సాయంతో ఆనందపురం పోలీసులు దాడులు నిర్వహించారు. నెత్తేరు వద్ద నిల్వ ఉంచిన దాసరి దేముడు. అలాగే బొడ్డపాలెం గ్రామంలో చల్ల. లక్ష్మి వీరు ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్నారని వీరిపై కేసులు నమోదు చేసి భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటన్ జడ్జ్ వీరికి 14 రోజులు డిమాండ్ విధించినట్లు ఆనందపురం పోలీసులు తెలిపారు.

# అంబుజా సిమెంట్ గ్రేడింగ్ కంపెనీ ఏర్పాటు పై ప్రజా అభిప్రాయాన్ని గౌరవించండి

### - ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాదుల డిమాండ్



**గాజువాక, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** గంగవరం అదాని పోర్ట్ యాజమాన్యం గతంలో పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన. గంగవరం మరియు దిబ్బపాలెం నిర్వాసిత కార్మికులను విచక్షణా రహితంగ తొలగించడమే కాకుండా గుజరాత్ నుంచి కార్మికులను తెచ్చుకుని స్థానిక కార్మిక హక్కులను కాలరాస్తుందని ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు . ఈ ప్రాంతాన్ని పూర్తిగా కాలుష్యమయం చేసి ప్రజల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. పెదగంట్యాడ పరిసర ప్రాంతంలో అంబుజా గ్రేడింగ్ సిమెంట్ ఏర్పాటు చేస్తానంటూ ప్రయత్నాలు చేయడం అత్యంత ఆక్షేపణయమన్నారు. ఇప్పటికే అధానిపోర్టు వలన కాలుష్య కోరల్లో చిక్కుకున్న గాజువాక ప్రాంతం ఈ గ్రేడింగ్ సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో తీవ్రమైన అనారోగ్యంతో పాటు ప్రజా జీవనానికి పెనుముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపు లేకుండా గంగవరం పోర్ట్ లో సుమారు 7000 కోట్ల ప్రభుత్వ వాటాను 600 కోట్ల రూపాయలకే ప్రభుత్వ హక్కును అదానికి దారా దత్తం చేసి ప్రజల హక్కును కాల రాశాడని విమర్శించారు. వైకాపా పాలకులు అనుసరించిన ద్వంద విధానాల వల్లనే అదాని పోర్ట్ యాజమాన్యం ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా అదాని యాజమాన్యం గాజువాక ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి బేషరతుగా అంబుజా గ్రేడింగ్ సిమెంట్ కంపెనీ ప్రతిపాదనను ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బిసి రిజర్వేషన్ కోర్ట్ తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకం గా రావచ్చు



**విశాఖపట్టణం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ జివో నెంబర్ 9 ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి హై కోర్టులో రిజర్వేషన్లపై 8-10-25 తేది న విచారణకు రానున్న సందర్భంగా తెలంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకార ముహర్తాన్ని బట్టీ జ్యోతిష్యశాస్త్రంలో నవగ్రహాల సంచారం పరిశీలన చేయగా హైకోర్టులో తీర్పు వాయిదా పడడంగాని, నిరుత్సహమయిన పలితంగాని రావచ్చు కోర్టు తీర్పు అంత అనుకలంగా వుండకపోవచ్చునని విశాఖపట్నం కు చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్యం పండుతులు విశ్వకర్మ లక్కోజీ శివరామ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసారు.

# జీఎస్టీపై విద్యార్థులకు పోటీలు



**ఆనందపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన జీఎస్టీ సూపర్ సేవింగ్ పథకంపై ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వివిధ రకాల పోటీలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో డాక్టర్ వి. జానకి ఆధ్వర్యంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు సమన్వయంతో క్విజ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ మాట్లాడిన ఎంపీడీవో జానకి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా తక్కువ జీఎస్టీ రేట్లు అమలులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేద మరియు మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఉపయోగపడే వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించి, కొన్ని అవసరమైన వస్తువులపై పూర్తిగా పన్ను మినహాయింపులు కల్పించారని తెలిపారు. జీఎస్టీపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ చిన్న వాల్తేర్ అధికారి పి. ఫాల్గుణరావు, గ్రామ కార్యదర్శి రఘునాథ్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ చందక వెంకట్రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోహర్, ఉపాధ్యాయులు భాస్కరరావు, ముత్యాల నాయుడు, ప్రమానాదం, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.




# లాభాల బాటలో నాగులపల్లి సొసైటీ

## - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**మునగపాక, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలు(పీఏసీఎస్)ల ద్వారా రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా ఆయా సంఘాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు, నాగులాపల్లి పీఏసీఎస్ లో గల సంఘ సభ్యులకు డివిడెండ్లు పంపిణీ కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విజయకుమార్ చేతులమీదుగా సంఘ సభ్యులకు, రైతులకు డివిడెండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ నాగులాపల్లి పీఏసీఎస్ లో గల 3655 మంది సభ్యులకు వారి షేర్‌ధనంలో 15శాతం చొప్పున డివిడెండ్ల కింద మొత్తం 6 లక్షల 60వేల రూపాయలను అందజేయడం అభినందనీయమన్నారు. అలాగే ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించి జీఎస్టీ ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీనిపై ప్రతీ రైతు అవగాహన కల్పించుకొని వినియోగించుకోవాలన్నారు. రైతులకు ఉపయోగపడే అన్నిరకాల పనిముట్లు, యంత్రాలు, పరికరాలపై 12శాతం నుంచి 5శాతంకు జీఎస్టీ తగ్గించారని, దీనివలన ప్రతీరైతుకు మేలు చేకూరుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ లు రాష్ట్రంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారని, ముఖ్యంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని విజయకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ యల్లపు వెంకట భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన డైరెక్టర్లు సుందరపు శ్రీనివాసరావు, కొంతం పార్వతీ జగదీశ్వరరావు, సంఘ సీఈవో మళ్ల స్వామి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పీఏసీఎస్ చైర్మన్ విల్లూరి నూకనర్సింగరావు, ఆవ కాలువ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసి నాయుడు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి నూకాలయ్య, పల్లి నర్సింగరావు ,సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్లు చోరీ పై కాంగ్రెస్ సంతకాల సేకరణ



**పాయకరావుపేట, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఓట్లు చోరీ పై పాయకరావుపేటలో కాంగ్రెస్ నేతలు మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న,పాయకరావుపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పోలవరపు అప్పలరాజు, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ గుమ్మల గోవిందు,జిల్లా జనరల్ సెక్రెటరీ శంకర్, నక్కపల్లి మండల అధ్యక్షులు ప్రగడ చంద్రరావు, కోటవురట్ల మండల అధ్యక్షులు నడింపల్లి నూకరాజు, ఓ బి సి వైస్ చైర్మన్ బర్రె జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమవుతున్న కొలువు తీరిన శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవాలు



**అచ్చుతాపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:**అచ్చుతాపురం మండలంలో హరిపాలెం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు ప్రసిద్ధి చెందిన శ్రీ గౌరీపరమేశ్వరులను సోమవారం రాత్రి శ్రీ రామాలయంలో మేళతాళాలతో సాంప్రదాయ పద్ధతిలో గ్రామ ఉత్సవ కమిటి వారు ప్రవేశపెట్టారు, అధిక సంఖ్యలో గ్రామస్తులు యావన్మంది ముందుగా పూజలు నిర్వహించారు. శ్రీ గౌరీపరమేశ్వరుల విగ్రహం ఇవ్వడానికి గత కొన్ని సంవత్సరాల క్రితంముందుగా పేరు నమోదు చేసుకున్న ఆడారి నాగేశ్వరరావు శ్యామల దంపతులు ఈ సంవత్సరం అమ్మవారిని ఇవ్వడం జరిగింది, దసరా పౌర్ణమి నేటి నుండి కార్తీక పౌర్ణమి తదుపరి బుధవారం నవంబర్ 12 వరకు రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. నవంబర్ 12 తేదీన శ్రీ గౌరీపరమేశ్వరల అనుపు మహోత్సవం భారీఎత్తున నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయిస్తున్నారు.

# మాజీ సిఎం జగన్ రోడ్డు పర్యటనకు అనుమతులు లేవు

**- భద్రతా కారణాలు దృష్ట్యా అనుమతి నిరాకరణ**
**- హెలికాప్టర్ అయితే పరిశీలిస్తాం**
**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**




**అనకాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 9న అనకాపల్లి జిల్లా పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడారు. ఈ నెల 4న వైయస్ఆర్సీపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావుకు ఈ నెల 9న మాకవరపాలెం వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ విచ్చేస్తున్నారని ఇచ్చిన సమాచారం మేరకు పరిశీలన చేయగా విశాఖపట్నం ఎయిర్పోర్టు నుంచి మాకవరపాలెం వరకు 63 కిలోమీటర్ల రహదారి ఉందని అన్నారు. రహదారిలో ప్రధాన కూడళ్ల వద్ద వేలాది మందితో గుమ్మికూడి ఉండడం భద్రతకు విఘాతమని, లంకెలపాలెం కూడలి వద్ద సుమారు 3 వేల మంది, కొత్తూరు వద్ద 7 వేల మంది, తాళ్ళపాలెం వద్ద 7 వేల మంది, డైట్ సెంటర్ లో వెయ్యి మందిని సేకరిస్తున్నట్లు మాకు వచ్చిన సమాచారం. ఇంత మంది జనాభాతో రోడ్డు పర్యటన చాలా ప్రమాదకరమైనదిగా గుర్తించామని అన్నారు. జాతీయ రహదారిపై అత్యవసర సమయాల్లో కూడా కాన్వాయి మరింత ఇబ్బంది కలుగుతుందని భావించాము. జెడ్ ప్లస్ సెక్యూరిటీ కలిగిన వ్యక్తిని గాజువాక, లంకెలపాలెం వంటి బిజీ రోడ్డులో ఇండస్ట్రియల్ బెల్టు ఉద్యోగులు, ఫార్మా , ట్రాన్స్పోర్ట్ ఎకనమిక్ ఎఫెక్ట్ అవుతాయన్నారు. 63 కిలోమీటర్ల సెక్యూరిటీ అవసరం ఉంది ఫలితంగా పోలీసులకు ఇబ్బందులు ఉన్నాయని, జనసమూహం వలన ప్రాణహాని ఉందని అన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ప్రమాదంలో 41 మంది మరణించగా, వందకు పైగా క్షతగాత్రులైయ్యారని హెచ్చరించారు. రోడ్డు పర్యటనకు అనుమతులు లేవని, హెలికాప్టర్ లో వెళ్తామని అడిగితే పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఆఖరుగా భద్రతా కారణాలు దృష్ట్యా అనుమతి నిరాకరిస్తున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో జరిగిన వంటి సంఘటనలు పునరావతం కాకుండా ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో అనుమతులు లేకపోయినా పర్యటన చేయాలని చూస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిఎస్పి పి. శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# లండన్‌లో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌తో స్పీకర్ అయ్యన్నపాత్రుడు భేటీ



**నర్సీపట్నం, అక్టోబర్ 7 , మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌తో లండన్‌లో భేటీ అయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు వెళ్తున్న భారత ప్రతినిధుల గౌరవార్థం యూకేలోని భారత హైకమిషనర్ అక్టోబర్ 6వ తేదీన లండన్‌లోని ఇండియా హౌస్‌లో విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ పాల్గొన్నారు. అనంతరం, 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొనేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈరోజు (అక్టోబర్ 7) ఉదయం లండన్ నుండి బ్రిడ్జ్‌టౌన్‌కు బయలుదేరి వెళ్లారు.

# ప్రశాంతి నగర్ లో చెరువుని తలపిస్తున్న రోడ్డు



**పాయకరావుపేట, అక్టోబర్ 7 , మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ప్రశాంతి నగర్ లో ప్రధాన రోడ్డు మార్గం ఒక పక్క వర్షపు నీరుతో మరో పక్క డ్రైనేజీ కాలువ మురికి నీరుతో పెద్ద చెరువును తలపిస్తూ ప్రజల రాకపోకలకు తీవ్ర సమస్యగా మారింది.డ్రైనేజ్ కాలువ మురికి నీరు పోయే మార్గం లేక రోడ్డు మీదే నిలిచిపోవడం వల్ల దోమలు, దుర్వాసనతో ఆ ప్రాంతవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు,దానికి తోడు వర్షపు నీరు చేరి పెద్ద గుంతలా పడి చెరువులా ఏర్పడింది. స్కూల్ పిల్లలు,వృద్ధులు,మహిళలు ఈ రోడ్డు మీద నడిచే క్రమంలో గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారని పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఘనంగా వాల్మీకి జయంతి



**అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం అనకాపల్లి కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పమాలాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి ఇతర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుంగిన వంతెన పనులు వెంటనే చేపట్టాలి

## - సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన



**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** కృష్ణారాయుడుపేట కాలువపై కుంగిన వంతెన నిర్మాణం పనులు వెంటనే చేపట్టి ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం క్రిష్ణా రాయుడుపేట వద్ద బ్రిడ్జిని పరిశీలించి దేవరాపల్లి ఆర్ టి సి కాంప్లెక్స్ లో ప్రయాణికులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రిష్ణారాయుడుపేట సమీపంలో బ్రిడ్జి డామేజ్ అయ్యి ఆర్టీసీ బస్సులు అక్కడే ఆగిపోతు న్నందున దేవరాపల్లి



నుండి వైజాగ్ వయా కొత్తవలస మీదుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మీదుగా వైజాగ్ వెళ్లే వారు, ఈ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు ఆగిపోయి సుమారు మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే అనేక సార్లు ప్రజా సంఘాలు ఆందోళన చేసిన పలితంగా కె కోటపాడు ఆర్ అండ్ బి ఏ. ఈ ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధిం చినదని దీనికి టెండర్ కూడా పిలిచారని తెలిపారు అన్నారు. ప్రభుత్వమే ఈబ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి, ప్రజలు కష్టాలను తీర్చాలని వెంకన్న డిమాండ్ చేశారు.




## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి , అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భోజనం పెట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళ వారం డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడంతో పాటు,వంటలను ఎంపీడీవో పైడితల్లి రుచి చూశారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ విద్యార్థులు ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశు భ్రంగా కడగాలని సూచించారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుం దని ఎంపీడీవో చెప్పారు. పౌష్టికా హారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారమును బాలికలు విధిగా తీసుకోవాలని పేర్కొన్నారు.

## పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

### స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగిందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మండలానికి సంబంధించి మంజూరు అయిన స్మార్ట్ కార్డులను మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో కలిసి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ పౌరసర ఫరాల వ్యవస్థలో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే జగదీశ్వరి పేర్కొన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా ముఖ్యమంత్రి పాలన సాగుతుందని ఎంపీపీ ఉరిటి రామా రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు),రావుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్), బోను చంద్రశేఖర రావు, బోను సురేష్, బాణాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి



**సీతానగరం, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** పీహెచ్సీ, పెద అంకలాం పిహెచ్సీల పరిధిలో ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ డిమాండ్లతో వినతి పత్రాన్ని సిహెచ్ఓ వెంకటరమణకి సిఐటియు యూనియన్ అందించింది. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.రాము మాట్లాడారు. పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు అనారోగ్యంతో మరణించిన వారికి నేటికీ దహన సంస్కార ఖర్చులు ఇవ్వడం లేదని, కావున గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను అందించాలని కోరారు. రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనమూ, 26వేలు చెల్లించాలని, అన్నిరకాల సెలవులు, జాతీయ సెలవులు, పండగ సెలవులు, వారంతపు సెలవులు, క్యాజువల్, మెడికల్ లీవ్‌లు ఇవ్వాలి, అన్ని రకాల ఆన్‌లైన్ పనులు రద్దు చేయాలని, 5జి సిమ్ ఫోన్లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పీహెచ్సి లీడర్స్ ఆర్.లక్ష్మి, బి.రవణమ్మ, జి.సంతోషి కుమారి, అరుణ తదితర ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనది

### – గిరిజన బాలబాలికలను ఉత్తమ విద్యల్లో రాణించారంటే ఆ ఘనత ఉపాధ్యులదే

### – పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ





**సీతంపేట అక్టోబర్ 7మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కంటే గౌరవప్రమైనదని పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం సీతంపేట ఐటిడిఏలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయులు నిజాయితీ, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తే విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంతో ఓపిక, పట్టుదల ఉంటుందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా సీతంపేట ఐటిడిఎ పరిధిలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి షీల్డ్ మరియు ప్రశంసా పత్రమును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, డిప్యూటీ డిఈవో జి.రామ్ మోహనరావు, ఐటిడిఏ పరిపాలనాధికారి వి.సునీల్, సూపరెండెంట్ అప్పారావు పిఎంఆర్సి సిబ్బంది చిరంజీవి, రాములమ్మ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదు కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు



**పాచిపెంట, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మండలంలో పి కోనవలస పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులను గంజాయితో పట్టుకోవడం జరిగిందని ఎస్సై కే వెంకట సురేష్ తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం ఒడిస్సా రాష్ట్రం జైపూర్ నుండి ఆంధ్ర మీదుగా కాశీ వెళ్ళుటకు ముగ్గురు వ్యక్తులు పీ కోనవలస చెక్ పోస్ట్ దాటుతుండగా పోలీసులు వారిపై అనుమానం రావడంతో వారి కలిగి ఉన్న బ్యాగులను తనిఖీ చేయగా వారి వద్ద నుండి 5 కేజీల గంజాయి ప్యాకెట్ ను లభించిందని తెలిపారు. వారి వద్ద లభ్యమైన గంజాయి జైపూర్ దగ్గరలో గుప్తేశ్వరం ప్రాంతంలో కొన్నట్లు తెలిపారు.

ఆ ముగ్గురు వ్యక్తులకు గంజాయి సేవించడం అలవాటు ఉన్నందున వారి సొంతానికి వినియోగించుకొనుటకు ఉన్నట్లుగా తెలియజేశారని అన్నారు. గంజాయి తరలించడం గాని వారి వద్ద ఉంచుకోవడం గాని ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం నేరమని తెలియజేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే వెంకట సురేష్ తెలిపారు.

# సూపర్ జీఎస్టీ 2.0పై విద్యార్థులకు అవగాహన




**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఒకే దేశం, ఒకే మార్కెట్, ఒకే పన్ను విధానంలో భాగంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 తో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది అని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పైల శంకరరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) లో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 పై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు.. జీఎస్టీ 2.0 వలన ప్రజలకు పన్ను భారం తగ్గి పొదుపు పెరుగుతుందని అన్నారు . సామాన్యులు వినియోగించే నిత్యావసరాలపై ధరలు తగ్గడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. కళాశాల ఇన్కమ్ టాక్స్ అధ్యాపకులు ఏ. గిరిబాబు మాట్లాడుతూ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానము, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంస్కరణలు జీఎస్టీ చరిత్ర తదితర విషయాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. సెమినార్ అనంతరం ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులు తో కలిసి కళాశాల నుండి స్థానిక ఎలాం జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, నాగభూషణరావు, రామారావు, విజయకుమార్ నాయుడు, శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మురిసేలా... భక్తజనం మెచ్చేలా..!




## పైడితల్లి మహిమలపై పల్లి నల్లనయ్య పాటలు



**విజయనగరం కార్పొరేషన్ అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు పురస్కార గ్రహీత, తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యుడు,ప్రముఖ గేయ రచయిత విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య "విజయనగర శ్రీ పైడితల్లమ్మ మహిమలు" పేరిట తొమ్మిది పాటలు రాశారు. విజయనగర వైభవం, పైడితల్లమ్మ స్థలపురాణం, వనం గుడి వెలసింది పైడితల్లి, జయ జయహో పైడితల్లి, శ్రీ పైడితల్లి నీకు వందనం, విజయనగర గారాల పట్టి, సిరిమానోత్సవం, మా విజయానివి నీవే పైడితల్లి, పైడితల్లి హారతి పాటలను అద్భుతంగా రాశారు.

భక్తజన హృదయాల్లో పెన వేసుకున్న అమ్మవారి వనంగుడి, చదురుగుడి, పెద్ద చెరువు ప్రాశస్త్యం గురించి చక్కగా వర్ణించిన ఆయన జాలారివల, తెల్ల ఏనుగు, సిరిమాను మహాత్మ్యం గురించి రాసిన పాటలకు భక్తజనం నీరాజనం పలికారు. విజయనగరం గారాల పట్టి అంటూ పూసపాటి రాజవంశీయుల ఆడబిడ్డ పైడితల్లి అమ్మ మురిసేలా.. జనం మెచ్చేలా.. విజయనగరం పులకరించేలా చాలా చక్కగా వర్ణించారు. అన్ని పాటలు ఆద్యంతం వినోదాత్మకంగా, ఆసక్తికరంగా ఉన్నాయి.

## ఉపాధి హామీ పథకంలో వేతన శ్రామికులకు ఈకేవైసీ

**బాడంగి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా వేతన శ్రామికులందరికీ ఈ కేవైసీ చేయించడం కార్యక్రమం మండలంలో విజయవంతంగా కొనసాగుతోందని ఏపీవో కె.సాయిరాం అన్నారు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు 9,447 మంది శ్రామికులకు ఈ కేవైసీ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు ఈ రోజు ఆనవరం, కోటిపల్లి, పినపెంకి గ్రామ పంచాయతీలలో ఏపీఓ సాయిరామ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్షేత్ర పరిశీలన చేపట్టారు. పినపెంకి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించి, శ్రామికులతో మాట్లాడారు,మండలంలోని మిగిలిన శ్రామికులందరికీ కూడా వచ్చే రెండు రోజులలో ఈకెవైసి పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.





## జగన్నాధపురంలో వాటర్ ప్లాంటును ప్రారంభించిన గివ్ వెల్

**బొబ్బిలి, అక్టోబర్ 07: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ లో మంగళవారం అమెరికా స్వచ్ఛంద సంస్థ "గివె వెల్ అందించిన వాటర్ క్లోరినేషన్ మిషనరీని వారి ప్రతినిధి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు రౌతు తిరుపతిరావు, వార్డ్ మెంబర్ చింతల బెలగం తౌడు బాబు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే దిశగా పెద్ద అడుగు వేయబడింది.

# తస్మాత్ జాగ్రత్త ! ఎంపీటీసీలు మార్పుపై పుకార్లు?

**– పాత ఎంపీటీసీ ల పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు.! – సాధ్యాసాధ్యాలపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం !**

**మెరకముడిదాం అక్టోబరు 7 మేజర్ న్యూస్ :** మండలం లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఇప్పుడున్న ఎంపీటీసీల పరిధిని మార్చి, పాత ఎంపీటీసీ ల స్థానాలుగా మార్చేందుకు పథక రచన జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గత మూడు నెలలు కిందట ఈ ఆలోచనకు బీజం పడినట్లు సమాచారం..ఇదే విషయాన్ని ఎంపీపీ పదవి కోసం ఆశలు పెట్టుకొన్న ఒక నాయకుడు ఆ నాయకుని కి సంబంధించిన పార్టీ పెద్దలు వద్ద పంచాయితీ పెట్టినట్లు తెలిసింది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల బలాబలాలను, ఎంపీటీసీల వారీగా బేరీజు వేసుకున్న ఆ నాయుకుడు ఈ ఎంపీటీసీలు పునర్విభజన ప్రతి పాదన వారి పార్టీ అధినేత వద్దకు తీసుకువెళ్లి ,ఒప్పించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పునర్విభజన జరిగి పాత ఎంపీటీసీ ల పరిధిలోకి 16 ఎంపీటీసీ స్థానాలు ను తీసుకువస్తే కనక ఎంపీపీ, జడ్పిటిసి పదవులను సునాయాసంగా గెలుచు కోవచ్చునని తమ పార్టీ పెద్దలకు వివరించి దాదాపు ఆమోదం పొందారని బహిరంగాననే గుస గుసలు వినిపిస్తున్నాయి. తమ పార్టీ పెద్దలు సదరు నాయకుడుకు ఇస్తున్న ప్రయారిటీని అడ్డం పెట్టుకొని ఆ మండల నాయకుడు మాత్రం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పీఠాన్ని దక్కించుకొనేందుకు అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని, పార్టీ పెద్దలు వద్ద ఉంచుతూ ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని పబ్లిక్ టాక్. ఇదే సందర్భంలో అతని చూపు గ్రామ పంచాయతీ ల విడగొట్టడం పై కూడా పడినట్లు సమాచారం. ఈ కోణం లోనే సదరు నాయకుడు సాధ్యాసాధ్యాలు చూసుకోకుండా, చెల్లాపురం పంచాయితీ ని రెండు గా విడగొట్టేందుకు కూడా సదరు నాయకుడు వెనుకాడలేదు. మూడు గ్రామాల వారికి మాటను కూడా ఇచ్చేశారు.విడదీయడానికి వెనకా , ముందు చూసుకోకుండా మూడు గ్రామాలు వారిని సంతకాల సేకరణ చేయమని పురమాయించినట్లు పబ్లిక్ టాక్. అయితే నిభందనలు అడ్డు వచ్చిన నేపథ్యంలో ఆ ప్రయత్నం విరమించుకున్నారని తెలియవచ్చింది. ఈ పుకార్లను ఆ నోటా! ఈ నోటా! తెలుసు కుంటున్న, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేద్దామనుకున్న ఆశావహుల్లో టెన్సన్ మొదలైంది. కాగా ఎంపీటీసీలు, పంచాయితీల మార్పు పై వస్తున్న వార్తలను కొట్టి పారేయలేమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ ప్రధానోత్సవంలో పాల్గొన్న బోమ్మి నాయిని లక్ష్మణరావు

**సీతానగరం అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలో సోమవారం స్వచ్ఛంద అవార్డ్స్ 2025 అధికారులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు పాల్గొన్నారు. అవార్డ్స్ ప్రధానోత్సవం అనంతరం బోమ్మి నాయిని లక్ష్మణరావు మాట్లాడుతూ ఉత్తమ అవార్డు పొందిన ప్రతి ఒక్కరు పలువురు సిబ్బందికి ఆదర్శం కావాలన్నారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా తీసుకుచ్చారని మార్పు అనేది మన నుంచే మొదలవ్వాలని అన్నారు.




## కృష్ణాపురం గ్రామంలో తూటి కాడ కషాయం తయారీ



**బాడంగి, అక్టోబర్ 7 (మేజర్ న్యూస్) :** తూటి కాడ కసాయంతో తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగిబడి సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ పి సూర్యలక్ష్మి అన్నారు సోమవారం ఆమె ఆధ్వర్యంలో బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోగల కృష్ణాపురం గ్రామములో రైతులతో కలిసి ఆమె సామూహికంగా దోమపోటు నివారణ కోసం 50 లీటర్లు తూటి కాడ కషాయం తయారు చేశారు 10 కిలోల తూటి కాడ ఆకులు, 15 లీటర్ల నీరు, అర కిలో పశువుల పేడ కలిపి, ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టి, ఆ ద్రావణాన్ని 24 గంటలు చల్లారిన తర్వాత వడకట్టి ఎకరా పొలంలోపిచికారి చేయాలని రైతులకు ఆమె అవగాహన కల్పించారుఈ కషాయం పిచికారి చేయడం ద్వారా పంటలపై దోమపోటు, పురుగులు తగ్గి పంట ఆరోగ్యం మెరుగు పడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐసిఆర్పి సునీత మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో కొలువు తీరిన నందీశ్వరుడు



**తెర్లాం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో నందీశ్వర విగ్రహాలు కొలువు తీరాయి. ఈ సందర్భంగా పాముల వలసలో గ్రామ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నందీశ్వర విగ్రహాలు లను ప్రతిష్ఠించారు. ముత్తైదువులు గౌరీ దేవికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి వేడుకున్నారు. ప్రతీ ఏటా జరుపు కునే ఈ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. అలాగే వెలగ వలస పెరుమాలి అరసబలగ ఆమిటి లోచేర్ల తదితర గ్రామాల్లో నందీశ్వర విగ్రహాలు ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించారు.

## ఎమ్మార్ అగ్రహారంలో పొలం పిలుస్తుంది

సమావేశంలో మాట్లాడుతున్న ఏడి మధుసూదన రావు



**తెర్లాం, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎమ్మార్ అగ్రహారం గ్రామంలో వరి పంట సాగు పద్ధతులపై పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ బొబ్బిలి అసిస్టెంట్ డైరెక్టర్ బి మధుసూదన రావు నిర్వహించారు. మంగళవారం గ్రామ సచివాలయంలో గల రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక పంటల పద్ధతుల పైన దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం చేసిన రైతులు మొక్కజొన్న చెరకు వంటి పంటలకు సస్యరక్షణ పద్ధతులను అవలంబించాలని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం పొందాలని సూచించారు. సేంద్రియ ఎరువుల ద్వారానే రైతులు అధిక దిగుబడులు లాభాలు ఆర్జించవచ్చునన్నారు. అందుకు పురుగుల మందులు ఎరువులు వాడకం తగ్గించుకోవాలని నానో యూరియా ద్వారా రైతులు సాగు పద్ధతులు అవలంబించి ఆదాయం చవి చూడాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు వ్యవసాయ పంటల పైన పలు రకాల సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి లొట్టి వెంకట్రావు గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఎన్.బూర్జవలస సర్పంచ్ సేవలు ప్రశంసనీయం

– సర్పంచ్ గణపతి మరి కొందరికి ఆదర్శం



**తెర్లాం, అక్టోబర్ 6, మేజర్ న్యూస్ :** మండలం ఎన్.బూర్జవలస గ్రామ పంచాయితీ సర్పంచ్ పైల గణపతి సేవలు ప్రశంసనీయం. ఎన్.బూర్జ వలస రోడ్ జంక్షన్ నుంచి గ్రామం మీదుగా బూరిపేట పోవు బి.టి.రోడ్డు గుంతలుగా మారి చిత్తడిగా మారింది. వాహన దారులు గుండెను చేతబట్టుకొని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది అని గ్రామస్థులతో పాటు ప్రయాణికులు వాపోతున్నారు. ఆ దుస్థితి చూసి చలించిన సర్పంచ్‌పైల గణపతి తన స్వంత నిధులు వెచ్చించి రోడ్ గుంతలు పూడ్చే కార్య క్రమాన్ని చేపట్టారు. అసలే వర్షాలతో రోడ్ చిత్తడి చిత్తడిగా మారడం వలన ప్రయాణీకులు నరకం చూసామనీ వారు పేర్కొంటున్నారు. జేసిబిని తెప్పించి లూజ్ సోయాల్ తీయించి ఆ గుంతలలో 40 మీటర్లు కంకర కసరా బుగ్గి రెండు మిక్స్ చేసి గుంతలు కప్పించారు. గ్రామ బస్ స్టాండ్ నుంచి బూరిపేటకు పోవు మధ్య గల చెరువు వరకు పని చేయించి శహబాస్ అనిపించుకున్నారు. మరి అతను చేసే పనిని మరి కొందరు ఆదర్శం కావాలని ఆశిద్దాం.

## దవళ లక్ష్మణరావుకి శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ సిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితలైన దవళ లక్ష్మణరావుకి నెల్లిమర్ల నగరపంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మంగళవారం శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో మొయిద గ్రామంలో లక్ష్మణరావుని కలిసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసినవారిలో వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, మద్దిల వాసు ఉన్నారు.

కాశిందొరవలస గ్రామంలో

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



**బొబ్బిలి, అక్టోబర్ 07, మేజర్ న్యూస :** మండలంలోని కాసిందొర వలస గ్రామంలో పై పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పంట క్షేత్ర సందర్శన చేస్తూ. మొన్న కురిసిన భారీ వర్షాలకు పొలాలలో నిలబడిన నీరును చిన్న చిన్న కాలు ద్వారా బయటికి పంపిస్తూ మొక్క నిలబడడానికి అవసరమైన పొటాషిని ఎకరానికి 50 కేజీలు మరియు యూరియా కలిపి వేసుకున్నచో వర్షాలు వలన దెబ్బతిన్న పంటలను రికవరీ చేసుకోవచ్చుని. అదేవిధంగా మెగ్నీషియం మరియు బోరాన్ లోపం వలన ఆకులు ఎర్రబడుట మరియు కాయ పూర్తిగా పగలకపోవడం లేదా మునిగిపోవడం అంటివి కనిపిస్తాయి వీటి నివారణకు మెగ్నీషియం సల్ఫేట్ మరియు బోరాన్ కలిసి ఉన్న ఫార్ములా ఫోర్ అనే సూక్ష్మ పోషక పదార్థాలను లీటర్ నీటికి ఐదు గ్రాములు చెప్పిన కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాసిందొర వలస ఉద్యాన సహాయకులు చొక్కాకు అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## బాడంగి పాఠశాలలో స్కౌట్స్&గైడ్స్ విద్యార్థుల ఎంపిక



**బాడంగి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్&గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు విద్యార్థుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం దత్తి సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 6వ నుంచి 9వ తరగతి వరకు 320 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శారీరక సామర్థ్యం, క్రమశిక్షణ, నాయకత్వం, సహకార భావం ఆధారంగా 64 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కార్యక్రమాన్ని స్కౌట్ మాస్టర్ కొల్లి ఈశ్వరరావు, గైడ్ కెప్టెన్ ఉమామహేశ్వరి పర్యవేక్షించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ "స్కౌట్స్&గైడ్స్ యూనిట్ విద్యార్థుల్లో సేవాగుణం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందిస్తుంది" అని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు స్కౌట్ మాస్టర్ తెలిపారు.

## ప్రతీ ఒక్కరూ కళ్లను సంరక్షించుకోండి




**తెర్లాం, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రతీ ఒక్కరూ సకాలంలో కంటి పరీక్షలు చేసుకోవడం తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా తమ కళ్ళను కాపాడుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పెంద్దింటి వంశి కృష అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం మరియు ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్టు సంయుక్త అధ్వర్యంలో 26వ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

అలాగే రోటీరియన్ ఎస్. వసంత రావు ఆప్తాలిక్ ఆఫీసర్ మాట్లాడుతూ కంటి ముందు రంగు రంగుల వలయాలు నల్లటి చుక్కలు ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ కనిపించినప్పుడు వెంటనే సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. 40 సంవత్సరాలు పూర్తి అయిన వెంటనే సమగ్ర నేత్ర వైద్య నిపుణులు చే తనిఖీలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పాటు వైద్యాధికారి నీ డాక్టర్ రెడ్డి స్వాతి సామాజిక ఆరోగ్య అధికారీ బి. భాస్కర రావు మహిళా ఆరోగ్య పర్యవేక్షరాలు మిడ్ లెవెల్ హెల్త్ పర్సన్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

– డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యం – ఎగ్ కార్ట్‌ను ప్రారంభించిన ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని... అదే విధంగా స్వయం ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా పలు పథకాలు మంజూరు చేయడం జరుగు తుందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నా రు. మండల పరిధిలోని ఎర్రన్నగుడి జంక్షన్ లో మండలానికి మోడల్ గా ప్రభుత్వం మంజూరు చేసిన ఎగ్ కార్ట్ బండిని మంగళవారం మండల పరి షత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ప్రారంభిం చారు. అనంతరం మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పల నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ ఉరిటి రామా రావు మాట్లాడారు. పోషకాలు కలిగిన కోడిగుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా జీవించ వచ్చంటూ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) ద్వారా కోడిగుడ్లు వినియోగంను పెంచడం త ద్వారా ఆరోగ్య వంతమైన సమా జాన్ని నిర్మించడంతో పాటు డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్య లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్)తో నేషనల్ ఎగ్ కోఆర్డి నేషన్ కమిటీ ఒప్పందం కుదుర్చు కోవడం జరిగిందని ఎంపీపీ రామా రావు తెలిపారు. ఇందులో బాగంగా దాదాపు 50 వేల రూపాయలు విలువ చేసిన ఎగ్ కార్ట్ లను డ్వాక్రా మహిళలకు ఉచితంగా అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. డ్వాక్రా మహిళ లకు ఉపాధి అవకాశాలను కల్పించే దుకు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎగ్ కార్ట్ ల వినూ త్న పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నిత్యం కోడిగుడ్లు వంటకాలతో పోషకాహార మును అందిస్తూ డ్వాక్రా మహిళలు రోజు వారి ఆదాయం పొందేందుకు ఎగ్ కార్ట్‌లు ఎంతగానో దోహద పడతా యని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ యూనిట్ విలువ 50 వేల రూపాయలు కాగా ఇందులో 35 వేల రూపాయలు యూనిట్ కాగా, మరో 15 వేల రూపాయలు విలువైన వంట సామాగ్రిని డ్వాక్రా మహిళలు వ్యాపా రాన్ని అభివృద్ధి చేసుకు నేందుకు అవసరమైన రుణ సదుపాయము ను కల్పించడం జరుగుతుందన్నా రు. ప్రస్తుతం మండలానికి ఒక మోడల్ యూనిట్ మంజూరు అయ్యిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మండల టిడిపి కన్వీనర్ ఎం.నారాయణ స్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, రావుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు



(మహేష్), బోను చంద్రశేఖర రావు, బోను సురేష్, బాణాల సురేష్,వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయు డు,వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, మరియదాసు,వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, యేగిరెడ్డి భవాని, ఓలేటి పావని తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల విద్యార్థుల మృతిపై..

# మంత్రి సంధ్యారాణి వ్యాఖ్యలు సమంజసం కాదు..

**– పరామర్శలకు వచ్చారా..? ప్రతిపక్షాలపై విమర్శలకు వచ్చారా.? – అధికారి , ప్రతిపక్షాలు పరస్పర విమర్శలుమాని విద్యార్థుల ప్రాణాలు కాపాడాలి**
**– సరైన తాగు నీరు అందించకపోవడం వలనే విద్యార్థులు పచ్చ కామెర్లు బారిన పడ్డారు – విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
**– మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి – ఆర్సీఎస్, పిడిఎస్ఓ నాయకులు పీడిక అసిరి, కె.సోమేష్ డిమాండ్**



**మక్కువ, అక్టోబర్ 7, (మేజర్ న్యూస్)** : పార్వతీపురం మన్యం జిల్లా , కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థుల మృతి పై గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యలు సమంజసం కాదని రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి , పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కె సోమేశ్ విమర్శించారు. మంగళవారం నాడు మండలంలో మార్కొండ పుట్టి గ్రామంలో కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థుల మృతి కి నిరసనగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పీడిక అసిరి, పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కె సోమేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల మృతి పై , గిజనరాలైన ఉండి కూడా రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని వారు విమర్శించారు.

దసరా సెలవులకు ఇళ్లకు వచ్చిన విద్యార్థులు మృతి చెందితే, ప్రభుత్వానికి సంబంధం ఏమిటని వ్యాఖ్యానించడం సమంజసం కాదని విమర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన తాగు నీరు అందించకపోవడం వల్లే , పచ్చకామేర్లు వ్యాధులు బారిన ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మరో 120 మంది విద్యార్థులు అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించడానికి వచ్చిన మన్యం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కింజరపు అచ్చంనాయుడు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పిల్లలను పరామర్శించడానికి వచ్చినట్టు లేదని, ప్రతిపక్షాలను విమర్శించడానికి వచ్చినట్లు ఉందని విమర్శించారు.

అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు పరస్పర విమర్శలు మానుకొని, చావు బతుకులతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ప్రాణాలను కాపాడేందుకు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. విద్యార్థుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించి, మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారము అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు మరలా పునవృతం కాకుండా అన్ని హాస్టల్స్‌లో కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అన్ని వసతి గృహాల్లో ఆర్.ఓ.వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందజేసి , వసతి గృహాల్లో మురుగు నీరు నిలబడకుండా డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయాలని, దోమలు పెరగకుండా ప్రతి నెల క్లోరినేషన్ చేసి , విద్యార్థులకు దోమతెరలు అందజేసి కిటికీ తలుపులకు మెస్ లు ఏర్పాటు చేయాలన్నారు . విద్యార్థులకు సరిపడినన్ని గదులు నిర్మించి , డైనింగ్ హాల్ , వంటగదులు అదనంగా నిర్మించి, ప్రతి నెల హెల్త్ చెకప్ లు నిర్వహించాలని కోరారు. హెల్త్ వాలంటీర్లు లేని హాస్టల్స్ లో , హెల్త్ వాలంటీర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కొండపుట్టి, కోదుపెద్ద వలస, తెలగడ వలస, బొడ్డు సామంతవలస, గైసీల తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అలాగే రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, వాసు, సీతయ్య, సింహాచలం వాసిరెడ్డి పెదమాకులు, బిరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ముఖ్యమైన పండుగలలో అట్లతద్ది ఒకటి

**– స్త్రీలు సౌభాగ్యము కోసం చేసుకునే వ్రతం అట్లతద్ది – అట్లతద్ది నోము గురించి వివరించిన వివిఎస్ఎల్ఎన్ శర్మ**



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** అట్లతద్ది ఆరట్లోయ్... ముద్దపప్పోయ్ మూడట్లోయ్...ఈనెల 9వ తేదీ గురువారం ఆశ్వయుజ శుద్ధ తదియనాడు పెళ్లికాని యువతులు చేసుకునే పండుగ అట్లతద్ది...ముఖ్యంగా స్త్రీలు నిర్వహించుకునే పండుగ...అట్లతద్ది లేదా అట్ల తదియ తెలుగువారి ముఖ్యమైన పండుగలలో ఒకటి...ఆశ్వయుజ బహుళ తదియనాడు నిర్వహించు కుంటారని వేమకోటి వాస్తు జ్యోతిష్యాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తుఆచార్య, సంఖ్యా శాస్త్ర విశారద, సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మాన గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ భక్తులకు తెలియ జేశారు. ఈసందర్భంగా జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బ లక్ష్మీనరసింహశర్మ అట్లతద్ది పండుగ విశిష్టతను సూర్యదినపత్రిక పాఠకులకు, భక్తులకు వివరించారు. అట్ల తద్దిపై చాలా పాటలు ఉన్నప్ప టికీ"అట్లతద్ది ఆరట్లోయ్" ముద్ద పప్పు మూడట్లోయ్"అంటూ సాగే పాట మాత్రం మంచి ప్రజాదరణ పొందిందని ఈపండుగను గోరిం టాకు పండగ, ఉయ్యాల పండుగ అని కూడా పలు ప్రాంతాల్లో పిలుస్తారన్నారు. గౌరీదేవి శివుడిని భర్తగా పొందాలని కృతనిచ్చయంతో ఉందని త్రిలోక సంచారి అయిన నారదుడు తెలుసుకోవడం జరిగిం దన్నారు. ఈమేరకు గౌరీదేవి కోరిక ఫలించాలంటే అట్లతద్ది వ్రతం చేయమని నారదుడు సూచించడం జరిగిందన్నారు. నారదుడు ప్రోద్బలంతో పార్వతీదేవి చేసిన వ్రతమే అట్లతద్ది ఇది స్త్రీలు సౌభాగ్యము కోసం చేసు కునే వ్రతం అని చెప్పారు.ఆడపడు చులకు, బంధువులకు, ఇరుగు పొరుగు వాళ్లకు వాయినాలు ఇవ్వటం పరిపాటి. సాయం సమయము నందు వాయినాలు,నైవేద్యాలు పూర్తి చేసుకుని గోపూజకు వెళ్లి అటు నుండి చెరువులు, నదులు, కాలువ ల్లో దీపాలను వదిలి, చెట్లకు ఊయ లలు కట్టి ఊగడం చేస్తుంటారు. ఆశ్వయుజ మాసంలో ఉసిరి, గోంగూర తదితర ఆహార పదార్థాలు అధికంగా లభిస్తాయి.

ఈసమయంలో వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యప రముగా ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడించారు. ఈసమయంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం వల్ల వారి శరీరంలోని అధిక వేడి సైతం తగ్గ తుందని ఆటపాటలు వల్ల శరీరానికి మంచి వ్యాయామంతో పాటు మనసు ఉత్సాహకరంగా ఉంటుందన్నారు.పచ్చని చెట్ల మధ్య ఉయ్యాల ఊగడం వల్ల స్వచ్ఛమైన గాలి సైతం శరీరానికి అందుతుంద న్నారు. ఈరోజు ఉపవాసం ఉండడం వల్ల జీర్ణక్రియ సైతం సక్రమంగా పని చేస్తుందని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహశర్మ భక్తులకు ఉద్బోధించారు.

## ఘనంగా గౌరీపౌర్ణమి ఉత్సవాలు.. మేళ తాళాలతో ఘనంగా తిరువీధి మహోత్సవం



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం గౌరీపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం నుంచి మూడు రోజులు పాటు గౌరీపౌర్ణమి ఉత్సవాలను నిర్వహించనున్నారు. నందివాహనంపై ఈశ్వరుడు, పార్వతి, గంగ ప్రతిమలను ప్రతిష్టించిన అనంతరం భక్తులకు దర్శనముకు అనుమతించనున్నారు. ఉల్లిభద్ర, రావివలస, కారివలస, పెద్దూరు, రావుపల్లి, శివ్వాం, కొత్తూరు, కొత్త పల్లి, గొట్టివలస, గిజబ, బురదవెంకటాపురం తదితర గ్రామాల్లో గౌరీపౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తు న్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వ హించనున్న గౌరీపౌర్ణమి ఉత్సవా లలో భాగంగా నిర్వాహకులు పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఉల్లిభద్ర గ్రామంలో మరడాన కుటుంబీకులు ఆధ్వర్యంలో గౌరీ పౌర్ణమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.నాగూరు గ్రామంలో ఏగిరెడ్డి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో గౌరీపౌర్ణమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అదే విధంగా మండల కేంద్రంలో గౌరీపౌర్ణమి ఉత్సవాలలో భాగముగా ప్రతిష్టా కార్యక్రమం అనంతరం భక్తులు దర్శించుకోవడం జరుగుతుం దని పూజారి కిరణంపల్లి తిరుపతి రావు తెలిపారు.

## పొట్ట దశలో పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వేయాలి





**పాచిపెంట, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** రైతులు కేవలం యూరియా మీద మాత్రమే ఆధారపడకుండా పంటకు కావలసిన నత్రజని భాస్వరం మరియు పొటాష్ ఎరువులను సమతూకంలో వాడాలి లేని యెడల పోషక లోపాలు ఏర్పడి దిగుబడి తగ్గుతుంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో మోసూరు గ్రామంలో విఏఎల్ దుర్గా ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు పొటాష్ ఎరువులు రెండు దఫాలుగా వేసుకోవాలని మొదటిసారి దమ్ము లో 15 కిలోలు, రెండవసారి చిరు పొట్ట సమీపిస్తున్న దశలో 15 కిలోలు వేసుకోవడం వలన చీడపీడలు తట్టుకునే శక్తి పంటకు వస్తుందని అన్నారు. అలాగే గింజల బరువు నాణ్యత బాగా పెరుగుతాయి అని తెలిపారు . యూరియాను మూడు దశలలో వరి పంటకు 25 కిలోల చొప్పున మొక్కదశ పిలక దశ చిరు పొట్ట దశలో వేసుకోవాలని తెలిపారు. భాస్వరం మరియు కాంప్లెక్స్ ఎరువులను కేవలం దుక్కిలో లేదా దమ్ములో మాత్రమే వేసుకోవాలని తెలిపారు. రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని పంట నష్టాలకు వ్యవసాయ రుణాలకు పంటల బీమా పథకాలకు మద్దతు ధరతో పంటల కొనుగోలుకు ఈ పంట అవసరమని తెలిపారు. అనంతరం క్షేత్ర సందర్శన చేసి వరి పంటకు ఆకు మూడత పురుగు మరియు సుడిదోమ ఉన్నట్లుగా గుర్తించారు. వీటి నివారణకు ఎసిఫేట్ లేదా కార్తాఫ్ హైడ్రోక్లోరైడ్ లేదా చెస్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి ఖర్చు లేకుండా కేవలం తూటి కాడ కషాయం ద్వారా దోమపోటును సమర్ధవంతంగా నివారించవచ్చని తెలిపారు. అనంతరం సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో జిల్లేడు ద్రావణం తయారు చేయించారు. ఈ జిల్లేడు ద్రావణం లో అనేక పోషకాలు ఉంటాయని రసాయన ఎరువులైన పొటాష్ వంటివి బస్తా 18 పైగా ఉంటుందని ఎలాంటి ఖర్చు లేకుండా జిల్లేడు ద్రావణం ద్వారా పంటకు మంచి పొటాషియం అందించవచ్చని తెలిపారు.

## బిఆర్ అంబేద్కర్ గురుకులంకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు

### ప్రిన్సిపాల్ ఏ.రజనికుమారికి అభినందనలు వెల్లువ



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో చక్కని ప్రతిభ కనబరిచిన గరుగు బిల్లి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యు లు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డిలు స్వచ్ఛ ఆంధ్ర అవా ర్డును ప్రధానం చేశారు.ఈసందర్భగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల ప్రిన్సిపాల్ ఏ రజినికుమారి రాష్ట్ర గిరిజన సంక్షేమము మరియు స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు.వివిధ కేటగిరీలలో స్వచ్ఛత కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన మున్సి పాలిటీలకు కేంద్రం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల తరహాలో రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను అందజేయడం జరిగింది.

దేశ ప్రధాని న్యాయమూర్తి గవాయ్‌పై చెప్పు విసిరేందుకు యత్నించిన

# లాయర్ మతోన్మాద దాడిని ఖండిస్తూ నిరసన రాస్తారోకో




**బలిజిపేట, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన రాస్తారోకో ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూర్వ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ సోమ వారం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బీఆర్ గవాయ్ పై సనాతన ధర్మానికి మద్దతుగా నిలిచే మతోన్మాదం తలకెక్కిన ఓ న్యాయవాది దాడికి యత్నించారు.

ఆయనపై చెప్పు విసిరేందుకు ప్రయత్నించాడు. ఈ దుర్మార్గాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిపిఎం కోరుతుంది. ఓ కేసు విచారణ సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుంది. విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన సదరు లాయర్.. షూ తీసి సిజేఐ పైకి విసిరేందుకు ప్రయత్నించారు.

వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ లాయర్‌ని అడ్డుకుని అతనిని బయటకి లాక్కెళ్లారు. అనంతరం అతనిని పోలీసులకు అప్పగించారు. ఆ సమయంలో ఆ న్యాయవాది 'సనాతనానికి జరిగే అవమానాన్ని మేము సహించము..' అంటూ గట్టిగా అరిచారు. ఇలాంటి ఘటనలు తనని ప్రభావితం చేయవని ఆయన పేర్కొన్నారు. మిగతా లాయర్లను తమ వాదనలను కొనసాగించమని ఆదేశించారు ఇది సిజెఐ సంస్కారానికి నిదర్శనం. అయితే ప్రజాస్వామ్యంలో దాడులు దౌర్జన్యాలు సరైంది కాదని ఇది రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అవగాహన చేసేది గా యాడ్ చేసిన లాయర్ పై కఠిన చర్యలు చేపట్టాలని. ఇలాంటి మతోన్మాదాన్ని ప్రోత్సహించే దాడులను ప్రజలంతా ఖండించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వై మన్మధరావు పార్టీ నాయకులు, దన్నాన తిన్నాద, గేదెల సత్యనారాయణ, ఆవు సాంబమూర్తి పి. అప్పారావు, జోజి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వస్తు సేవల పన్ను తగ్గింపుపై విస్తృత ప్రచారం



**గరుగుబిల్లి, అక్టోబర్ 7, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపుపై గ్రామ పంచాయతీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతోందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో మంగళవారం సూపర్ జీఎస్ టి... సూపర్ సేవింగ్స్ కు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. అదే విధంగా జి ఎస్ టి తగ్గింపుపై ఉల్లిభద్రలో ప్రతీ కుటుంబానికి కలిగే లబ్దిపై ప్రజలకు వివరించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి మాట్లాడుతూ వచ్చే నెల 19వ తేదీ వరకు మండలంలో సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత స్థాయిలో అవగాహన సద స్సులు నిర్వ హించడం జరుగు తుందని వెల్లడించారు. అవగాహన సదస్సులను పగడ్బందీగా నిర్వ హించేందుకు ప్రత్యేకంగా నియమిం చిన మండల స్థాయి అధికారులు కార్య క్రమం విజయవంతంకు తగు చర్య లు చేపట్టాల్సి ఉందని పేర్కొ న్నారు. అక్టోబర్ 14న భవన నిర్మాణ సామాగ్రి, కాంట్రాక్టర్లకు కలిగే ప్రయోజనాలపై ప్రదర్శనలు, అవగాహన కార్యక్ర మాలు చేపట్టనున్నామ న్నారు. 15న పర్యాటకం,ఆతిధ్యాలపై కలిగే లబ్దిపై సాండ్ ఆర్ట్, వివిధ శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా పర్యాటకులకు అవగాహన కలిగిం చాలని చెప్పారు. 16న రవాణా, లాజిస్టిక్స్ రంగంలో కలిగే లబ్దిని రవాణా కంపెనీల ద్వారా చిన్న వాహనాలతో ర్యాలీలు, వీధుల్లో సభలు ఏర్పాటుచేయాలని సూచించారు. 17న బొమ్మలు, క్రీడా సామాగ్రి కొనుగోళ్లలో కలిగే ప్రయోజనాలపై ప్రదర్శనలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. అక్టోబర్ 18న ఇంధనం, ఆటోమొబైల్ రంగాల్లో కలిగే లబ్ధిపై బైక్ ర్యాలీలు, పిఎం సూర్య ఘర్, కుసుమ్‌పై ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 19వ తేదీన మండల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీ డీవో పైడితల్లి వివరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్య దర్శి సూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహణ



**సీతానగరం అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీన వరకు మానసిక ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులు పాటు శిక్షణ తరగతులు విద్యార్థులకు మండలంలో జోగంపేట కేజీబీవీలో ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ యోగ ఆసనాల వల్ల మానసిక ఆరోగ్య ఎలా మెరుగు పడుతుందో విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ కౌన్సిలర్ రాంబాబు విద్యార్థులకు ఉద్దేశించి మానసిక ఆరోగ్య పిల్లల్లో మెరుగుపడే దానికి అవసరమైన విషయాలను చెప్పడం జరిగింది అలాగే త్రాగునీరు. తినే ఆహారం. నిద్ర, యోగ. సూర్య నమస్కారాలు. ఫిజికల్ యాక్టివేషన్ వల్ల వచ్చే మానసిక ఆరోగ్య మెరుగుపడే విధానం గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# పార్టీ మండల, గ్రామ కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి

**– మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



**బలిసిపేట అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు నాయకత్వంలో వివిధ స్థాయిలో అనుబంధ విభాగాల కమిటీలు నియామకం పూర్తి చేయడంతో పాటు మండల స్థాయి మరియు గ్రామ స్థాయిలో పార్టీ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడంపై పూర్తి దృష్టి బలిజిపేట మండల కేంద్రంపై సారించిన మాజీ ఎమ్మెల్యే స్థానిక నాయకులతో సమావేశమై త్వరితగతిన మండలాల పరిధిలో గల వివిధ అనుబంధ విభాగాలతో పాటు గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేయాలని వారికి దేశానిర్దేశం చేయడం జరిగినది. ఈరోజు ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన నేరుగా అక్కడ నుంచి బలిజిపేట చేరుకుని మండల నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొని వారితో చర్చించి కమిటీల నియామకంపై పూర్తి దృష్టి సారించాలని వారం రోజుల్లోగా అన్ని కమిటీల నియామకం పూర్తిచేసి అధిష్టానానికి అందజేయాలని వారికి ఆదేశించడం జరిగినది. ఇప్పటికే ఈ విషయంపై పార్వతిపురం అర్బన్, రూరల్ మరియు సీతానగరం మండల నాయకులతో చర్చించి వారికి దిశ నిర్దేశం చేయగా నేడు బలిజిపేట మండల నాయకులతో కూడా చర్చించి వారికి మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు పార్టీ బలోపేతంపై మరింత దృష్టి సారించడం జరిగినది. ఈ సమావేశంలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళి కృష్ణ, జడ్పిటిసి అలజంగి రవికుమార్, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తప్పిట ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**– పశు వైద్యాధికారి ఎస్.రామారావు**





**సీతానగరం అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఈ నెల 15వ తేదీ వరకు అన్ని గ్రామాలలో పాడి పశువులకు. దూడలకు వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి ఎస్ రామారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నాడు జోగంపేట గ్రామంలో పాడిపశువులకు గాలి కుంటు టికాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 12 వేల 8 వందల పాడి పశువులకు ఈ టీకాలు వేయడం జరిగిందని అలాగే ఈ టీకా కార్యక్రమాలను పరిశీలించేందుకు పశువైద్యాలు ఏ. ఉషారాణి అసిస్టెంట్ డైరెక్టర్. వి బి ఆర్ ఐ విజయవాడ. డాక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ .ఏ డి డి ఎల్. విజయనగరం సంబంధించి స్టేట్ టిమ్ పరిశీలించడం. పాడి రైతుల తో మాట్లాడటం జరిగిందని. అనంతరం వ్యాధి నివారణ కేకాల రికార్డులను పరిశీలించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు సిహెచ్ శిరీష. బీ లక్ష్మి .కే జానకి రామ్ తోపాటు పాడి రైతులు తదితరులు హాజరయ్యారు.

# వణ్యప్రానుల సంరక్షణపై ఆశ్రమ విద్యార్థినిలకు అవగాహన



**సీతంపేట అక్టోబర్ 7మేజర్ న్యూస్ :** పాలకొండ రేంజ్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం సీతంపేట మండలం కడగండి పంచాయతీ వొంద్రుజోల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నందు అటవీ శాఖ సిబ్బంది వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా విద్యార్దులకు వన్యప్రాణుల ఆవశ్యకత, రక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి జె.సోమేశ్వరరావు, బీట్ అధికారులు జాకీర్ అలీబేగ్, హరిబాబూ, ప్రశాంతి,ప్రభావతి మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కళావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా భూముల రీ సర్వే




**శ్రీకాకుళం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్** :నియోజకవర్గ పరిధిలో గల గార మండలం కొత్తూరు సైరిగాం గ్రామంలో మంగళవారం రి సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం పేరిట ఆర్భాటంగా చేపట్టిన రి సర్వేతో సమస్యలు పరిష్కారానికి నోచుకున్న పోగా తప్పులు కుప్పలుగా దొర్లి ఈ లోపాలకు సరిదిద్దుతూ రైతులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వం తప్పులు తడకగా సాగిన భూముల రీసర్వే లో సరిదిద్దామని తమ ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన రీ సర్వేలో ఎలాంటి తప్పులు ఆస్కారం లేకుండా చాలా పకడ్బందీగా కొనసాగిస్తారని రెవిన్యూ అధికారి తెలిపారు ఎలాంటి హడావిడి లేకుండా భూ యజమాలను ఒప్పించి ప్రతిష్టాత్మకంగా రి సర్వే ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని చెప్పారు. ఈసారి ప్రీతి మండలానికి ఒక గ్రామానికి పైలట్గా తీసుకొని రి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులు అందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో రి సర్వే చేస్తున్నారని చెప్పారు ఒక బ్లాక్లో ఉన్న అందరికీ వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాల్సిందిగా అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు మండల సర్వేరులు సచివాలయ సర్వేరులు గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిద్ధాశ్రమంలో 201వ పవిత్ర శక్తి హోమం



**నరసన్నపేట, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఇందిరానగర్ కోలనీ వద్దగల సిద్ధాశ్రమంలో 201వ పవిత్ర శక్తి హోమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ శక్తి హోమం అనేది హిందూమతంలో అగ్నిని ఉపయోగించి చేసే ఒక పవిత్ర యాగమని, దీని ద్వారా దేవతా శక్తిని ఆరాధించడం జరుగుతుందని, ఈ హోమం చేయడం వల్ల ప్రతికూల శక్తుల నుంచి రక్షణ, శత్రువులపై విజయం, శారీరక శుద్ధీకరణ, ఆరోగ్యం, విజయం కలుగుతాయన్నారు. ప్రతికూల శక్తుల నుండి రక్షణ, దుష్ట శక్తుల పీడ, మంత్ర విద్యల ప్రభావాల నుండి విముక్తి లభిస్తుందని, శత్రువులపై విజయం సాధించడంలో సహాయపడుతుందని, శారీరక, మానసిక శుద్ధీకరణ, హోమం చేయడం వల్ల శరీరం శుద్ధి చెంది, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుందన్నారు. అనంతరం సిద్ధాశ్రమ నిర్మాణ, నిర్వహణలో ప్రధాన భూమిక నిర్వహించి, భక్తి, జ్ఞాన దిశగా సన్మార్గాన్ని చూపి, ఎన్నో క్షేత్ర, ధర్మ మార్గదర్శి అయిన కీర్తి శేషులు మణికంఠ గురుస్వామి (ఉర్లాం మురళీమోహన్ రావు) సంస్కరణ సభను నిర్వహించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, స్థానిక భక్తులు, సిద్ధాశ్రమం శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టుల జీవోలు- ఒప్పందాలు రద్దు చేయాల్సిందే!



**అరకులోయ, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలను గిరిజనులు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు,బడా కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాల్సిందేనని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి,గుగ్గుడు క్లస్టర్ పెసా కమిటీ కార్యదర్శి పొద్దు. బాలదేవ్ పేర్కొన్నారు. మండలంలోని బస్కీ గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు.బస్కీ గ్రామపంచాయతీ సర్పంచ్ పాడి.రమేష్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా ఏజెన్సీలో హైడ్రో ప్రాజెక్టుల నిర్మాణం కోసం నవయుగ కంపెనీతో ఒప్పందం చేసుకుని జీవోలు జారీ చేయడం తగదన్నారు.ఆదివాసీ ప్రాంతంలో హక్కులు, చట్టాలను ఉల్లంఘించి హైడ్రోపవర్ ప్రాజెక్టులను నిర్మించేందుకు ముందడుగు వేస్తున్న నేపథ్యంలో ఆందోళనలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణ ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళనలు చేపట్టామని ఆయన చెప్పారు. అవసరమైతే జీవోలు, ఒప్పందాలు రద్దయ్యే వరకు ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొద్దు.బాలదేవ్ హెచ్చరించారు.గ్రామ సభలో నవయుగ కంపెనీ నిర్వాహకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజనులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సభలో మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు కిల్లో.రామన్న, మాజీ ఎంపీటీసీ,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బురిడి.దశరథ్,మాజీ సర్పంచ్ కామరాజు,మాజీ ఎంపీటీసీ నూకరాజు,పెసా కమిటీ సభ్యులు కొర్రా. మాణిక్యం,సమర్ధి.లైచోన్, పాంగి.బాబురావు,సమర్ధి. బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు



**నరసన్నపేట, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సత్యవరంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ రాజశేఖర్ పొన్నాడ మాట్లాడుతూ ధ్యానం, యోగా ప్రతిరోజూ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలియజేశారు. పాఠశాల యోగా ఇన్స్ట్రక్టర్ టి.అప్పన్న విద్యార్థులతో యోగా, ధ్యానం చేయించారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మానసిక ఆరోగ్య కౌన్సిలర్లను నియమించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అక్టోబర్ 10వ తేదీ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మానసిక ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.వకుల రత్నమాల, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**: పాయకరావుపేట సీ.ఐ అప్పన్న**



**పాయకరావుపేట, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని పాయకరావుపేట సి.ఐ జి. అప్పన్న ఆటో డ్రైవర్లను హెచ్చరించారు.చిత్రమంద్రి సెంటర్లో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో మంగళవారం సి.ఐ అప్పన్న ఆ ప్రాంతాన్ని సమీక్షించారు.ఆటోలు రోడ్డు పక్కన ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుందని ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.రోడ్లు ప్రక్కన బళ్ళు పై వ్యాపారం చేసుకునేవారికి నోటీసులు జారీ చేస్తామని, ట్రాఫిక్ కు ఎవరు అంతరాయం కలిగించిన ఉపేక్షించమని ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కు మోడల్ స్కూల్ విద్యార్థులు




**పోలాకి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికేంపకైనట్లు ప్రిన్సిపల్ పైడి ప్రవీణ తెలియజేశారు. ఎంపికైన మా విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలో అభినందించారు.క్రీడాకారులందరిని కూడా రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్ M. నీలం, పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అండర్ 17 విభాగం బాలికలు పి.ఝాన్సీ, 8వ తరగతి 3000 మీటర్స్ ఫస్ట్ ప్లేస్ అండర్ 19 విభాగం డి. భాను, సెకండ్ ఇయర్ ఎంఈసి, లాంగ్ జంప్ ఫస్ట్ ప్లేస్, డిస్కస్ త్రో ఫస్ట్ ప్లేస్, 200 మీటర్స్ ఫస్ట్ ప్లేస్, డి. వినీత్ కుమార్ సెకండియర్ సిఇసి 3000 మీటర్స్ సెకండ్ ప్లేస్ 6 కే ఏం క్రాస్ కంట్రీ సెకండ్ ప్లేస్ 3 కేఎం క్రాస్ కంట్రీ కి పి. తేజస్వారి ఫస్ట్ బైపిసి జి యశస్వి ఫస్ట్ బైపిసి ఎంపికైనట్లు పిడి,ఎం నీలం తెలియజేశారు.

## అభివృద్ధి పథంలో నాగులపల్లి

**మునగపాక, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండలం. లో నాగులపల్లి



గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సభ సర్పంచ్ జాము చిన్నమ్మ అధ్యక్షతన నిర్వహించారు ఈ సభ కి అతిథుగా. ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొని. మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అధికారములోకి . వచ్చినప్పటినుండి. అభివృద్ధి పదం వైపు దూసుకు పోవడమే కాకుండా. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల్లే. ప్రస్తుతం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అభివృద్ధిచేయడంతో పాటు. ప్రజా. సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా. అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడే సమస్యలు క్లియర్ చేయడం ద్వారా. ఎల్లమంచిలి నియోజకవర్గ ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు . ఈ కార్యక్రమాల్లో గ్రామ ఉప సర్పంచ్ గోసాల గోవింద్. పంచాయతీ కార్యదర్శి రమణ,పాలకవర్గ సభ్యులు తదితరు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రికి స్వచ్ఛ అవార్డు



**అరకులోయ, అక్టోబర్ 7, మేజర్ న్యూస్:** స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సాధనకు సమిష్టిగా కృషి చేసిన వైద్య విధాన పరిషత్ అరకులోయ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాము స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డు అందుకున్నారు. అరకులోయ,అనంతగిరి, డుంబ్రిగుడ మండలాలకు చెందిన ప్రజలకు పెద్దదిక్కుగా ఉన్న ఇక్కడి ఏకైక ఏరియా ఆసుపత్రిలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం,పర్యావరణాన్ని సంరక్షించడం వంటి కార్యక్రమాలను బాధ్యతగా చేపట్టి స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సాధనకు అహర్నిశలు శ్రమించిన ఏరియా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి రాము అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ చేతుల మీదుగా ఈనెల 6వ తేదీ సోమవారం అవార్డు తీసుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ డాక్టర్ రామును అభినందించి ప్రోత్సహించారు.ఇది ఇలా ఉండగా! సమగ్ర శిశు అభివృద్ధి సేవా సంస్థ కార్యాలయంతో పాటు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రతను పాటించడం,పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి కార్యక్రమాలు చేపట్టిన స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. లక్ష్మి అల్లూరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛ అవార్డు అందుకున్నారు. మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు కూడా జిల్లా కలెక్టర్ నుంచి స్వచ్ఛ అవార్డు తీసుకున్నారు.ఈ సందర్భంగా స్వచ్ఛ అవార్డు అందుకున్న ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాము,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ లక్ష్మి,సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు అల్లూరి జిల్లా కలెక్టర్ కు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**అరకులోయ, అక్టోబర్ 7, మేజర్న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.వాల్మీకి మహర్షి చిత్రపటానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో ప్రిన్సిపల్స్ పట్టాసి.చలపతిరావు,భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ధర్మ రక్షణలో వాల్మీకి మహర్షి రామాయణంలో ప్రజలకు వివరించారన్నారు. సమావేశంలో కళాశాల అధ్యాపకుడు సోంబాబు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. కొండబాబు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, అధ్యాపకులు కృష్ణమోహన్, గణేష్,రాజు,లచ్చన్న, కామేశ్వరరావు,అప్పారావు, వన్యపాల్,అంబికా,సునీల్ కుమార్,దొన్ను,భవాని,సురేష్, బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనయే కూటమి లక్ష్యం

### - జీసీసీ, ఆర్టీసీ చైర్మన్లు శ్రావణ్ కుమార్, దొన్నుదొర

**డుంబ్రిగుడ, అక్టోబర్ 07, మేజర్న్యూస్:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనయే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రం డుంబ్రిగుడలో ఆర్టీసీ రీజియన్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్చార్జి దొన్నుదొరతో కలిసి దుకాణాల చెంత కరపత్రాలను పంచుతూ సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంతో కూటమి శ్రేణులతో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్తంగా జీఎస్టీ తగ్గింపు శుభ పరిమాణమన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ బహుమతిని ఇచ్చిందన్నారు. సబ్బులు, ఉప్పు, నూనె వంటి సరకుల వరకు జీఎస్టీ తగ్గడంతో పేద ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ మాయ మాటలు నమ్మొద్దన్నారు. ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో వ్యవసాయ రైతులకు మేలు చేకూరిందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ. 15 వేలు ఆదా అయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందడగు వేసిన కూటమి ప్రభుత్వం, ఆటో డ్రైవర్ల సేవలో వారికి ఆర్థికంగా ఆదుకుందన్నారు. ప్రతి గిరిజన కుటుంబాల చెంతకు సంక్షేమం, అభివృద్ధిని తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎస్టీ కమిషన్ సభ్యుడు సాయిరాం, ఎంపీటీసీ సభ్యురాలు గీత, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ దన్నెరావు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జీయస్టి తగ్గింపు పై అవగాహన ర్యాలీ



**కొత్తూరు, అక్టోబర్ 7, మేజర్ న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఊరేగింపు. కొత్తూరు అక్టోబర్ 07(మేజర్ న్యూస్) కేంద్ర ప్రభుత్వం జి యస్ టి తగ్గింపు పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయరావు ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాన్య ప్రజానీకం శ్రేయస్సు దృష్టి లో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను గణనీయంగా తగ్గించారని, సామాన్య మధ్య తరగతి వర్గాలకు ఈ తగ్గింపు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. జి యస్ టి తగ్గింపు వలన ప్రయోజనం ప్రజల వద్దకు చేరేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. స్థానిక జూనియర్ కళాశాల నుండి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు,కొత్తూరు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తూరు పంచాయితీ కి స్వచ్ఛాంధ్ర అవార్డు



**కొత్తూరు, అక్టోబర్ 07, మేజర్న్యూస్:** కొత్తూరు పంచాయతీ కి జిల్లా స్థాయి లో స్వచ్ఛాంధ్ర అవార్డు కు ఎంపికైంది. జిల్లాలో ఐదు పంచాయతీ లు ఈ అవార్డు క్రింద ఎంపిక చేయగా వాటిలో కొత్తూరు పంచాయతీ జిల్లా స్థాయిలో ఈ అవార్డు క్రింద ఎంపికైంది. శ్రీకాకుళం జిల్లా కేంద్రం లో గల అంబేద్కర్ ఆడిటోరియం లో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రధానోత్సవంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతులు మీదుగా యంపిడిఓ వి నీరజ అవార్డు అందుకొన్నారు. సర్పంచ్ పడాల కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు ఆధ్వర్యంలో లో చెత్త సేకరణ లో పొడి , తడి చెత్త సేకరణ, గ్రీన్ అంబాసిడర్స్ సానిటరీ కి ఈ అవార్డు లభించింది. యంపిడిఓ వి నీరజ కు కొత్తూరు మండలం స్వచ్ఛ అవార్డు దక్కింది. ఈ అవార్డు యంపిడిఓ నీరజ దక్కడం పట్ల కలెక్టర్ అభినందించారు.

## మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం- ఆడారి మంజు



**మునగపాక, అక్టోబర్ 8, మేజర్న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అధ్యక్షతన మంగళవారం జీఎస్టీ పై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రవేశపెట్టడంపై ఆనందం వ్యక్తం చేశారు అలాగే బియ్యం. గోధుమలు. పాలు. కాయగూరలు పై GST జీఎస్టీ తగ్గించటంపై మహిళలు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపు కున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు కడియం అనురాధ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆడారి జానకి మండల మహిళా అధ్యక్షురాలు రేబాక మాలతి పెంటకోట స్వాతి చిన్ని దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి, సిఐటియు



**అచ్చుతాపురం, అక్టోబర్ 7, మేజర్న్యూస్:** ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అచ్చుతాపురం హరిపాలెం ప్రాథమిక ఆసుపత్రి వద్ద నిరసన తెలియజేసి వైద్యాధికారులకు వినపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ 20 ఏళు గా పనిచేస్తున్న ఆశ వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలని కార్మికులు గా గుర్తించాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని పెన్షన్ ఇవ్వాలని, రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని, ఈరోజు పేరుగుతున్న జనాభాకు అనుగునంగా ఆస ల నియమకం జరపాలని, అన్ని రకాల సెలవులు, 5%స్త్ర% మొబైల్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు ఎన్ సూర్యలక్ష్మి సిహెచ్ మంగమ్మ ఎస్ పార్వతి దేవుడమ్మ పల్లవి లావణ్య దుర్గా పోలమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జివిస్టి 2.0 పై అవగాహన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**నరసన్నపేట, అక్టోబర్ 7, మేజర్న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలలో జీఎస్టీ 2.0 అవగాహన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు వ ు ం గ ళ వా ర ం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు వ్యాసరచన జరిగిన పాఠశాలలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్యాసరచనలో, చిత్రలేఖన లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఉపయోగ అన్నిరకాల వస్తువులపై సడలించిన జివిస్టి తో అన్ని వర్గాల ప్రజలకి ఉపశమనం లభించిందని, దీనిపై ప్రతి వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఒక లక్ష్యంతో చదవాలి

**– ఆహార నాణ్యతలో రాజీ పడకూడదు**

**– రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి**

**శ్రీకాకుళం/ఎచ్చెర్ల/లావేరు,ఆమదాలవలస, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మధ్యాహ్న భోజన పథకంలో ఆహార నాణ్యతలో రాజీ పడకూడదని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం శ్రీకాకుళం అర్బన్, ఎచ్చెర్ల, లావేరు, ఆమదాలవలస మండలాల్లో ఆయన పర్యటించారు. శ్రీకాకుళం అర్బన్ హయాత్ నగర్, నీలంకాలనీ, వరం వీధిలో రేషన్ డిపో, అంగన్వాడీ కేంద్రాలను, ఎచ్చెర్ల మండలంలో అంగన్వాడి కేంద్రం, పోలీస్ క్వార్టర్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డా. బి.ఆర్ అంభేద్కర్ గురుకులం(బాలికలు), లావేరు మండలంలో అల్లినగరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం, మురపాకలో కస్తూరి గాంధీ బాలికా విద్యాలయాల ను ఆమదాలవలస మహాత్మాగాంధీ పూలే వసతీ గృహాన్ని, తిమ్మాపురం వద్ద జగ్గుశాసనపేట వద్ద గల కెజిబివిలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని చదవాలన్నారు. అన్నింటికీ చదువే మూలమని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను సక్రమంగా అర్థం చేసుకుని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. మంచి ఉద్యోగంలో స్థిరపడితే తల్లిదండ్రులకు మీ తరుపున అదే మంచి బహుమతి అవుతుందన్నారు. ప్రస్తుతం అంతా డిజిటల్ యుగం నడుస్తున్నదని, మనం కూడా కాలానికి అనుగుణంగా మారాలన్నారు. మనసుంటే మార్గం ఉంటుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మీరందరూ రాష్ట్ర భవిష్యత్తుకు ఒక సంపదన్నారు. భవిష్యత్తులో కలెక్టర్లు డాక్టర్లు, ఏ వృత్తిలో స్థిరపడిన ధర్మం, నీతి, నిజాయితీతో ప్రజలు దగ్గర మెలిగి, ప్రజల యొక్క మనస్సును గెలుచుకోవాలన్నారు. మనలో నైపుణ్యం ఉంటే భవిష్యత్తులో మంచి వృత్తిలో ఉంటామని విద్యార్థులనుద్దేశించి పేర్కొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని పలు చోట్ల పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. భోజనం చేసి వంటకాలను రుచి చూసి, మెనూ అమలు సక్రమంగా జరుగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోర్టిఫైడ్ రైస్‌లో విద్యార్థులకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయని తెలిపారు. గంజి వడబోయకుండా వండాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, పోషణ రంగాల్లో నాణ్యతపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఫిర్యాదులు వచ్చినచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడి కేంద్రాలు, పాఠశాల స్టాక్ పాయింట్ లో ఉన్న సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, సక్రమంగా ఉన్నవీ లేనిదీ తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా పౌర సరఫరాల అధికారి గుంట సూర్యప్రకాశ్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు డి. మధుసూదనరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవిబాబు, డి సి ఓ వై. యశోదలక్ష్మి, తూనికలు, కొలతల శాఖ అధికారి బలరామకృష్ణ, ఆహార భద్రత అధికారి లక్ష్మీ, పౌర సరఫరాల డి టి అనిల్ కుమార్, ఎచ్చెర్ల సి డి పి ఓ, తదితరులు పాల్గొన్నారు

# నేడే జాబ్ మేళా- కార్యాక్రమం

**:మెప్మా పీడీ వెంకటరావు**

**శ్రీకాకుళం, అక్టోబరు 7, మేజర్‌న్యూస్:** నేడే జాబ్ మేళా ఉందని మెప్మా పిడి వెంకటరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెప్మా, శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిపుణ సంస్థ వారి ద్వారా శ్రీకాకుళం పట్టణంలోని స్థానిక బాపూజీ కళామందిర్ లో అక్టోబరు 8వ తేదీన 15 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమమునకు స్టేట్ మిషన్ డైరెక్టర్, ఏ.పి.మెప్మా, గుంటూరు నుండి ఎన్. తేజ్ భరత్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమునకు జిల్లాలోని నాలుగు మున్సీపాలిటీలలోని మహిళా సంఘాల సభ్యులు లేదా వారి యొక్క సంబందికులైన నిరుద్యోగ యువత దాదాపు 1200 మంది వరకు హాజరవటం జరుగుతుందన్నారు. ఇందులో కనీసం 1000 మందివరకు ఉపాది కల్పించటమే ధ్యేయంగా 15 కంపెనీలు ప్రణాలికలు సిద్ధం చేయటం జరిగిందని, ఈ కార్యక్రమమునకు 5 రోజుల ముందు నుండి మెప్మా సిబ్బంది జిల్లాలోని మున్సిపాలిటిలలో నిరుద్యోగ యువత ను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయటం జరుగుతుందని వివరించారు. జాబ్ మేళా రోజు కూడా స్పాట్ రిజిస్ట్రేషన్ కు అవకాశం ఉన్నదని, ఈ కార్యక్రమమునకు నేరుగా హాజరై సద్వినియోగం చేసుకోవలసినదిగా మెప్మా పిడి ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకం వేతనదారులకు ముఖ ఆధారిత హాజరు

**: డ్వామా పి డి ఆర్ పూర్ణిమ దేవి**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 06, మేజర్‌న్యూస్:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న వేతనదారులకు "ముఖ ఆధారిత హాజరును ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా నమోదుకు అనకాపల్లి జిల్లాలో అక్టోబర్ 4వ తేదీ నుండి వేతనదారులు అందరికి ఎన్ఎంఎంఎస్ ఇ కె వై సి చేయడం జరుగుతుందని జిల్లా నీటి యాజమాన్య సంస్థపథక సంచాలకులు ఆర్ పూర్ణిమ దేవి తెలిపారు. ఇ కె వై సి లో భాగంగా వేతనదారుని ముఖమును ఆధార్ కార్డ్ లో ఉన్న ముఖముతో పోల్చి నమోదు చేయడం జరుగుతుంది ఇ కె వై సి ముఖ్య ఉద్దేశ్యం ఉపాధి హామీ పథకంలో ఒకరికి బదులు మరొకరు పనికి రాకుండా నియంత్రించేందుకు ముఖ ఆధారిత ద్వారా హాజరు వేసే పద్దతి ప్రారంభం కానున్నందున ఇకెవైసి చేయడం జరుగుతుందన్నారు అనకాపల్లి జిల్లా లో ఉపాధి హామీ పనులకు వచ్చేవారి సంఖ్య 3,68,156 మంది కి ఇకెవైసి గ్రామ గ్రామమున జరుగుతుంది. కావున వేతనదారులు అందరూ వారి యొక్క ఆధార్ కార్డ్ లు, జాబ్ కార్డ్ తో క్షేత్ర సహాయకుడి వద్ద ఇకెవైసి పూర్తి చేయించుకోవలసినదిగా తెలియపరుస్తున్నాము.ఇకెవైసి చెయ్యని వారికి హాజరు మరియు వేతన చెల్లింపులకు అవకాశం లేనందున తప్పనిసరిగా ఉపాధి హామీ పథకం వేతనదారులు అందరూ ముఖ ఆధారిత హాజరుకు ఈ కేవైసీ చేయించుకోవలసినది గా కోరుతున్నాం అన్నారు



# అరకులోయ మండలంలో భారీ వర్షం

**అరకులోయ, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం సమయంలో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా గంటకు పైగా జోరుగా వాన పడింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి.ఈ వర్షాలతో జనజీవనం స్తంభించి పోతుండగా,రహదారులపై నుంచి వరద నీరు ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. గ్రామాల్లోని రహదారులు బురదమయంగా తయారయ్యాయి.దీంతో ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

# కొత్తూరు పంచాయతీ సర్పంచ్ సీతయ్య ప్రజల వద్ద జిఎస్టి

**అనంతగిరి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ లో గల తుమ్మనవలస, దాంసారాయి, బెడ్డగూడ గ్రామలలో NDA కేంద్ర ప్రభుత్వం ఇటీవలే కాలం లో ప్రవేశపెట్టిన "జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పంచాయతీ సర్పంచ్ సీతయ్య ఆధ్వర్యంలో జీఎస్టీ విశృత ప్రచార కార్యక్రమం లో మాట్లాడుతూ గతం లో జీఎస్టీ అమలు విషయం లో అనేకమైన ఇబ్బందులు ఎదురైనా ఇప్పుడు వచ్చిన మార్పులు చిన్న చిన్న వ్యాపారాస్తులు ముఖ్యంగా మన గిరిజన ప్రాంతంలో వారపు సంత లలో గిరి జన ప్రాంత వ్యాపారాస్తులకు మరియు ప్రజలకు జీఎస్టీ సూపర్ సేవింగ్స్"వలన ఎంతో లాభదయకం అని అన్నారు .అలాగే స్థానిక "జీఎస్టీ" సంస్కారణలతో ముఖ్యమైన అంశం గ్రామీణ ప్రాంతల వారికి బ్యాంక్ రుణాలు, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు మరింత సులభంగా అందుతయన్నారు. దీని ద్వారా మన పంచాయతీ ప్రజలు ఆర్థిక బలపడొచ్చు అని కొనియాడారు. రాష్ట్రము లో కూటమి ప్రభుత్వ



రాధసారధిగా ఉన్నా చంద్రబాబు నాయుడు ఈ పక్రియ మరింత వేగవంతంగా చేస్తారని ఆశభావం వ్యక్తపరిశారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి మూతి బోయిన.సన్యాసి, బూత్ ఇంచార్జి. సారా. చంద్రయ్య, పిసాకమిటి అధ్యక్షురాలు సంతోషి, పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి పి. ధర్మ రావు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఆటో సోదరులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



**అనకాపల్లి, అక్టోబర్ 7,** స్థానిక బెల్లం మార్కెట్ లో ఆటో అసోసియేషన్ సభ్యులతో మంగళవారం డిఎస్పి శ్రావణి అధ్యక్షతన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా పట్టణం పరిధిలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, వాహన పత్రాలు, యూనిఫారం ధరించుకొని డ్రైవింగ్ చేయాలని, ఓవర్ లోడ్ చేయకూడదని వివరించారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేస్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం వెంకట నారాయణ, టౌన్ ఇన్స్పెక్టర్ టి విజయ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ జీ అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పర్యటన విజయవంతం చేయాలి

**– కరణం ధర్మశ్రీ**

**మునగపాక, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల వైసీపీ సమావేశం స్థానిక బొడ్డెడ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, పాల్గొని మాట్లాడుతూ 9వ తేదీ గురువారం నర్సీపట్నం మాకవరపాలెం దగ్గర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్య నాయుడు,సర్పంచులు, దాసరి అప్పారావు, దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీ సెట్టి గంగ అప్పలనాయుడు,ఇందల సింహాచలం నాయుడు, కాండ్రేగుల నూకరాజు,పెతకం శెట్టి రామ జోగినాయుడు,మల్ల సంజీవరావు,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము,మద్దాల వీరి నాయుడు, మొల్లెటి శంకర్ మల్ల కాశి సురేష్, బొడ్డేడ బుజ్జి, బి.గణేష్, కె.కిరణ్,ఇల్లా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు



సూర్య



# వాల్మీకి మహర్షి రామాయణం మానవతా విలువలకు స్ఫూర్తి ఎస్పీ తుహిన్ సిన్హా

**- జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు**




**అనకాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణం ద్వారా మానవతా విలువలు, ఉన్నతమైన ఆదర్శ భావాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అవలంబించుకోవాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్పీ “వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవజాతికి మధురమైన మార్గదర్శి కావ్యం. యుగాలు గడిచినా కూడా సమాజానికి ఆదర్శంగా నిలిచే విలువలను అందించింది. మనం ఆయన బోధనలను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మానవత్వం వికసిస్తుంది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, నర్సీపట్నం సబ్‌డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, లక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పజాస్వామ్య దేశంలో నిర్బంధం సరికాదు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న**



**పాయకరావుపేట, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ కి వ్యతిరేకంగా చేస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పాయకరావుపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలా నిర్బంధించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న పేర్కొన్నారు.ఆ ప్రాంతంలో 30 యాక్ట్ అమలులో ఉండటం వలన కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పోలవరపు అప్పలరాజు,జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ గుమ్మల గోవిందు,జిల్లా జనరల్ సెక్రెటరీ శంకర్,నక్కపల్లి మండల అధ్యక్షులు ప్రగడ చందర్రావు,కోటవురట్ల మండల అధ్యక్షులు నడింపల్లి నూకరాజు,ఓ బి సి వైస్ చైర్మన్ బర్రె జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్ పై మాడుగుల లోఅవగాహన ర్యాలీ



**వి మాడుగుల, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ టౌన్ టిడిపి పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ జనసేన మండల పార్టీ అధ్యక్షులు గర్రెడ్డి శివాజీ బిజెపి సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య కూటమి నాయకులు ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు 15000 వరకు ఆదా కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసిందన్నారు అనంతరం ర్యాలీగా వెల్లి ప్రతి షాపుకు జిఎస్టి కోసం అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వడ్డీ రాజ్ కుమార్ మజ్జి లక్ష్మణరావు జెర్రిపోతుల సూర్యనారాయణ పల్లా శ్రీనివాసరావు మజ్జి బాబ్జి లెక్కలు కాసుబాబు యనం శెట్టి సత్య రావు ఈశ్వరరావు సుంకర సింహాచలం నాయుడు పాచిలి నాగేశ్వరరావు మండలంలోఎంపీటీసీలు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు వివిధ అనుబంధ సంఘ నాయకులు కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్రుప్రీంకోర్టు జస్టిస్ గవాయ్ పై దాడికి నిరసనగా ధర్నా



**రావికమతం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడికి నిరసనగా కొత్తకోట గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మంగళవారం ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమంలో మల్లేటి రాజు, బుంగా బుల్లిబాబులు మాట్లాడుతూ దళితుల ఎదుగుదల అభివృద్ధి అగ్రవర్ణాలు చూడలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గవాయ్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఇటీవల చిత్తూరు జిల్లా దేవలంపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్రోల్ తో తగలబెట్టిన వారిపై కూడా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**అనకాపల్లి ప్రతినిధి ,అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మహర్షి వాల్మీకి



జయంతి సందర్భంగా మంగళవారం అనకాపల్లి కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పుష్పమాలాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి ఇతర సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాశీపురం రామాలయానికి సర్పంచ్ వితరణ



**కొత్తూరు, అక్టోబర్ 07, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం గురండి పంచాయితీ కాశీపురం రామాలయానికి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు ఇరవై వేల రూపాయలు విరాళం గా ఆలయ అభివృద్ధి కమిటీ కి అందజేశారు. గ్రామస్తులు ఐకమత్యం తో నిర్మిస్తున్న రామాలయానికి తనవంతు సాయం గా సర్పంచ్ అందజేశారు. ఇటువంటి కార్యక్రమానికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికి ఆశా కార్యకర్తలు నిరసన



**రావికమతం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో ఆశా కార్యకర్తలు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సంఘ జిల్లా కార్యదర్శి వజ్రపు సత్యవతి మాట్లాడుతూ కార్యకర్తలకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ లు ఇవ్వాలని, రాష్ట్ర జాతీయ వారాంతపు సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ సర్వేలు ఫలితాలు అప్లోడ్ చేయుటకు ఆధునిక మొబైల్స్ ఇవ్వాలని , అర్హులైన ఆశ కార్యకర్తలను ఏఎన్ఎం గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఆటో బైక్ డి యువకుడుకు గాయాలు

**రావికమతం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ఎదురెదురుగా ప్రయాణిస్తున్న ఆటో, బైక్ ఢీకొని యువకుడికి గాయాలయ్యాయి. గర్ణికం వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఈ ప్రమాదంలో మారబోయిన నాగ శీను కుడికాలు విరిగిపోయింది . స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యానికి 108 వాహనంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం నుంచి వస్తున్న రావికమతమనకు చెందిన ఆటో, చోడవరం నుంచి స్వగ్రామం పొన్నవోలు పంచాయతీ కుమ్మందానిపేట బైక్ పై వెళుతున్న శీను గాయపడ్డారు.



# నిస్సాన్ తాజా సి ఎస్యూవీ నిస్సాన్ టెక్టన్ విడుదల

**విశాఖపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** నిస్సాన్ మోటార్ ఇండియా గ్లోబల్ ఎస్‌యూవీ లైనప్‌కు సరికొత్త ఎడిషన్ కోసం డిజైన్ యొక్క ప్రివ్యూ సరికొత్త నిస్సాన్ టెక్టన్ ను ఆవిష్కరించినట్టు నిస్సాన్ మోటార్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరాబ్ వాట్సా తెలిపారు. నిస్సాన్ ఆశయాన్ని ప్రతిబింబించే పేరు గా టెక్టన్ ఉంటుందన్నారు. ఇది నిస్సాన్ యొక్క ఖచ్చితమైన ఇంజనీరింగ్ మరియు జీవితాలను సుసంపన్నం చేసే ఆవిష్కరణల నీతితో సమం చేస్తుందని, ఈ పేరు శక్తివంతమైన, ప్రీమియం సి ఎస్‌యువిని సూచిస్తుందన్నారు. ఇది ఇంజనీరింగ్ ఎక్సలెన్స్, పనితీరు మరియు విలక్షణమైన డిజైన్ గుర్తింపును కలిగి ఉంటుందన్నారు. టెక్టన్ వారి కెరీర్లు, అభిరుచులు లేదా జీవనశైలి ద్వారా “వారి ప్రపంచాన్ని రూపొందిస్తున్న” వారికి ఎంపిక అవుతుందన్నారు. 2026 లో దాని పూర్తి ఆవిష్కరణ మరియు అమ్మకాల ప్రారంభానికి ముందు, టెక్టన్ సి ఎస్యువి విభాగంగా రూపొందించబడిందన్నారు. ఇది నిస్సాన్ యొక్క ‘వన్ కార్, వన్ వరల్డ్’ స్ట్రాటజీ కింద రెండవ ఉత్పత్తి అవుతుందని, ఇది చెన్నై ప్లాంట్‌లో రెనాల్ట్‌తో కలిసి భారతదేశంలో అమ్మకానికి మరియు ప్రపంచ మార్కెట్లను ఎన్నుకోవటానికి భవిష్యత్తు ఎగుమతి గా నిలుస్తుందన్నారు.డిజైన్ మరియు ప్రేరణ నిస్సాన్ యొక్క సరికొత్త ఎస్‌యూవీ, టెక్టన్, సంస్థ యొక్క ఎక్కువ కాలం నడుస్తున్న మరియు అత్యంత ప్రసిద్ధ ఎస్‌యూవీ డిజైన్ ప్రేరణను పొందుతుందని చెప్పారు.



# సిజెఐ పై దాడి రాజ్యాంగంపై దాడితో సమానం!

**అచ్చుతాపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై న్యాయస్థానంలోనే భౌతిక దాడికి తెగబడడం తీవ్ర గర్హనీయమని జనవిజ్ఞాన వేదిక అచ్యుతాపురం మండలశాఖ ప్రతినిధులు మారిశెట్టి వెంకట అప్పారావు, ఉప్పాడ రాము,బొడ్డెడ రామ్ కుమార్ పేర్కొన్నారు ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడిగా కాక, భారత రాజ్యాంగంపై దాడిగా పరిగణిస్తునిస్తూ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సనాతన ధర్మం పేరుతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేయడం అనేది ఈ దేశంలో మతపరమైన దాడుల తీవ్రతకు అద్దంపడుతుంది. లౌకికతత్వానికి, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాల్సిన పాలకులు పనికట్టుకొని మతపరమైన భావజాలాన్ని, %=ూా% వంటి సంస్థలను ప్రోత్సహించడం వల్ల ఇటువంటి దాడులు పెరుగుదలకు



ముఖ్యమైన కారణమని పేర్కొన్నారు. ఈ దేశానికి రాజ్యాంగం ఒక్కటే ధర్మమని.., ఇతర ధర్మాలు ఏవీ రాజ్యాంగానికి ప్రత్యామ్నాయం కాజాలవని పేర్కొన్నారు. రాజ్యాంగంపై నమ్మకం లేనివాళ్లకు రాజ్యాంగ పదవుల్లో కొనసాగే అర్హత లేదని అన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**రావికమతం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మైనర్ బాలిక వివాహ ప్రయత్నాన్ని ఐసిడిఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు.



మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన వరుడు కు అగనంపూడి కి చెందిన 14 ఏళ్ల బాలిక తో పెళ్లికి ఇరు వర్గాలు అంగీకరించారు. నిశ్చితార్థం కూడా జరుపుకున్నారు.. విషయం తెలుసుకున్న అగనంపూడి కి చెందిన వారు ఈ సమాచారాన్ని చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన చైల్డ్ వెల్ఫేర్ అధికారులు స్థానిక ఐసిడిఎస్ అధికారులతో కలిసే వరుడు ఇంటికి చేరుకున్నారు. బాల్య వివాహాల వలన ఎదురయ్యే అనర్థాలు గురించి వరుడు కుటుంబ సభ్యులకు వివరించారు. బాలికకు మేజర్ అయ్యేవరకు వివాహాన్ని వాయిదా వేసుకోవాలని సూచించారు. దీనికి వరుడు కుటుంబ సభ్యులు అంగీకరించడం తో నిశ్చితార్థం చేసుకున్న అమ్మాయి మేజర్ అయ్యేవరకు వివాహం చేసుకోమని లిఖిత పూర్వకమైన హామీని వరుడు కుటుంబ సభ్యుల నుంచి అధికారులు తీసుకున్నారు.

## మాజీ సి.ఎం జగన్మోహన్ రెడ్డి గారి నర్సీపట్నం పర్యటనను విజయవంతం చేయండి

**పరవాడ , అక్టోబర్ 7, మేజర్ న్యూస్:** స్థానిక మండలం వై.సి.పి పార్టీ కార్యాలయంలో మాది సీఎం జగన్ పర్యటన విషయాలపై మండల నాయకులు తో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మరి ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తలమానికం అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి ముందడుగు వేయడంతో పాటు, విద్యా రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చేలగాటమాడుతున్నారని,ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం ,విద్య అందుబాటులో ఉండాలని సంకల్పించి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పీపీపీ ద్వారా ప్రైవేటుపరం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల అక్టోబర్ 9 వ తేదీన ఉదయం 9 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నం చేరుకొని అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తారని, ఈ సందర్భంగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి లంకెలపాలెం కూడలి లో సుమారు 5000 మంది తో ఘన స్వాగతం పలికి పర్యటనను పెద్ద ఎత్తున



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, సీనియర్ నాయకులు గండి రవికుమార్, చుక్క రాము నాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, యువజన విభాగం అధ్యక్షులు బండారు శ్రవణ్, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి అమ్మలు గోపి, మండల ప్రధాన కార్యదర్శి నందవరపు శ్రీను, మండల ఎస్.సి సెల్ అధ్యక్షులు ఈదులపాక సన్యాసిరావు, వై.సి.పి నాయకులు సురాడ మసేను, మడక సూరిబాబు, బొద్దపు చిన్నారవు, వెన్నెల సింహాద్రి, డెక్క శ్రీనివాసరావు, కన్నూరు నేస్తాలు, పైల సత్యనారాయణ (బొబ్బిలి), గండి సూరిబాబు, పాసిల దివ్య, వై.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గుర్తై యువకుడు కు గాయాలు

**రావికమతం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** దుర్గ నవరాత్రులకు అమర్చిన విద్యుత్ అలంకరణ దీపాలు ను విప్పుతుండగా యువకుడు షాక్ గురైన సంఘటన మంగళవారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మాడుగుల మండలం కింతలి గ్రామానికి చెందిన మంజేటి రాజు గాయపడ్డారు. హుటాహుటిన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. స్థానిక తట్టభంద జంక్షన్ లో ఇటీవల దుర్గా నవరాత్రుల ఉత్సవం జరిగింది.



దీనికోసం అమర్చిన విద్యుత్ అలంకరణ దీపాలను మంగళవారం రాత్రి విప్పుతున్నారు ఈ నేపథ్యంలో ఈ దీపాలకు అమర్చిన ఇనప వైరుకు గ్రామానికి విద్యుత్ సరఫరా కోసం అమర్చిన హై టెన్షన్ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో పెద్ద మంటలు చెలరేగి అలంకరణ దీపాల ఇనప తీగ ను బండిల్ గా చుట్టుతున్న రాజు స్వల్ప షాక్ కు గురయ్యాడు. హుటా హుటిన స్థానిక ఆరోగ్య కేంద్రనికి తరలించి చికిత్స అందిస్తున్నారు . ప్రస్తుతం ప్రాణాపాయ స్థితి లేదని వైద్య సిబ్బంది తెలిపారు

## మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

### :ఎలమంచిలి నియోజవర్గ సమయకర్త కర్ణం ధర్మశ్రీ

**అచ్యుతాపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం వైయస్సార్ పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో యలమంచి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ 9వ తేదీనా మాకవరపాలెం మెడికల్ కాలేజీను సందర్శించడానికి వస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన షెడ్యూల్ కోసం మంగళవారం అచ్యుతాపురం



మండలంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో నరేంద్రపురం గ్రామం వైయస్సార్ యువ నాయకుడు చందక శ్రీనివాసరావు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను నిరోదించుటకు తక్షణచర్యలు తీసుకోవాలి

### :జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 7, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించుటకు గుర్తించిన ప్రదేశాలలో అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశంలో గత సమావేశంలో చర్చించిన విషయాలపై తీసుకున్న చర్యలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలు (బ్లాక్ స్పాట్స్) గా గుర్తించిన 26 ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని, 15 రోజులలో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. వ్యక్తిగత వాహనాలతో పాటు, మైనింగు రవాణా వాహనాలను నిత్యం పర్యవేక్షించాలని, ఓవర్ లోడు చేస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలుగా గుర్తించిన 26 ప్రాంతాలకు 200 మీటర్లకు ముందుగా హెచ్చరిక బోర్డులను ప్రతి యాబై మీటర్లకు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఓవర్ లోడు, అత్యదికవేగం, వ్యతిరేక మార్గంలో ప్రయాణాలపై చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో లంకెలపాలెం నుండి పాయకరావుపేట వరకు జాతీయ రహదారి నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసారు. జాతీయ రహదారులపై ఆక్రమణలు



తొలగించాలని, పార్కింగు, దుకాణాలు ఏర్పాటుచేయకుండా నిరోధించాలని తెలిపారు. జాతీయ రహదారులపై నిరంతరం పెట్రోలింగు నిర్వహించాలని తెలిపారు. మైనింగు ప్రాంతాలలో శాశ్వత తనిఖీ కేంద్రాలు ఏర్పాటుచేసి ఓవర్ లోడు, ఓవర్ స్పీడు, రాంగ్ రూట్ డ్రైవింగు పై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవిన్యూ అదికారులు సూచించిన ప్రదేశాలలో ప్రమాదాలు జరుగకుండా జాతీయ రహదారులు, రోడ్లుభవనాలు, పంచాయతీ రాజ్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, నర్సీపట్నం ఆర్.డి.ఒ. వివి రమణ, జిల్లా రవాణా అదికారి జి.మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి హైమావతి, రోడ్లుభవనాలశాఖ ఇఇ ఎన్.సాంబశివరావు, డిఇఇ విద్యాసాగరరావు, పోలీసు, మైనింగు, ఆర్.టి.సి. అధికారులు పాల్గొన్నారు.

# దువ్వాడ రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్‌గా తీర్చిదిద్దనున్నాం

## - డివిజినల్ కమర్షియల్ మేనేజర్



**దువ్వాడ, గాజువాక, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అమృత్ భారత్ పథకము కింద దువ్వాడ రైల్వే స్టేషన్లో చేస్తున్న పనులను వాల్తేరు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పూజ సింగ్ మంగళవారం సందర్శించారు.ప్రత్యేక ప్రచారంలో భాగంగా 5.0అభివృద్ధి నేషనల్ ఫౌండేషన్ అమృత్ సంవాద్ రైల్వే సెంటర్ నేషనల్ గోల్డ్ జర్నీ సమావేశాన్ని దువ్వాడ స్టేషన్ విఐపి లాంచ్ లో మంగళవారం నిర్వహించారు. దువ్వాడ యూజర్స్ అసోసియేషన్, ప్రయాణికులు అమృత భారత్ పథకం కింద దువ్వాడ రైల్వే స్టేషన్ మరింత అభివృద్ధి చేయడానికి పలు సూచనలు చేశారు. ప్రధానంగా ఎస్కలేటర్లు ఏర్పాటు,ద్విచక్ర వాహనాల పార్కింగ్ కు షెడ్డు ఏర్పాటు, ప్లాస్టిక్ నివారించే దానిలో భాగంగా వస్త్ర సంచులు, హ్యాండీక్రాఫ్ట్స్ వస్తువులు, చేతి మగ్గాల పై తయారైన వస్త్రాలు మొదలైన వాటి కోసం దుకాణాలు ఏర్పాటు చేయడం, ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేయడం నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వద్ద లోకాస్ట్ షాపులు ఏర్పాటు చేయడం, వి ఎస్ సి జెడ్ వంతెన వద్ద వే టు ప్లాట్ఫారం-1, మరియు -4 అనే నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని, వీల్ చైర్లు, బ్యాటరీ కార్లు సులువుగా రాకపోకలు సాగించేలా ప్లాట్ఫాములను ఇంటర్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని సూచించారు.దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ డిసిఎం ను ఘనంగా సత్కరించారు. నాలుగో నెంబర్ ప్లాట్ఫారం వద్ద పి ఆర్ఎస్ కౌంటర్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు మరియు కార్లకు పార్కింగ్ రేట్లు తగ్గింపు చేయాలను కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం దువ్వాడ ప్లాట్ఫారం -1లో నిర్మిస్తున్న భవనాన్ని ఆమె పరిశీలించారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు కే ఈశ్వర్, వి. జాషువా, వీర్రాజు, కామేశ్వరరావు, విజయకుమార్, సరోజినీ, లక్ష్మణ్, భాస్కర్, రైల్వే విభాగం అధికారులు రవి కిరణ్,ఎం.ఎస్.రావు, గణేష్, రైల్వే ప్రజా సంబంధాల అధికారి జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులు సృష్టించినా జగన్ పర్యటన జరిగి తీరుతుంది

## - మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్టణం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ నర్సీపట్నం వస్తున్నారని పర్యటన వివరాలు విశాఖ నగర సీపీ, అనకాపల్లి ఎస్పీకి తెలియజేశామనీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేసారు. జగన్ పర్యటనకు 65 వేల మంది వస్తారని చెప్పి, పోలీసులు అనుమతి నిరాకరిస్తున్నారని పోలీసు లెక్కల ప్రకారమే 65 వేల మంది ప్రజలు వస్తారని అంచనా వేశారు. పోలీసుల లెక్కలు ద్వారా ప్రభుత్వం మీద ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుంది. విశాఖ నుంచి నర్సీపట్నం వెళ్లేందుకు మరొక రూట్ పోలీసులు చెప్పాలి. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయలేమని అంటున్నారు. మీరు ఎప్పుడూ సక్రమంగా వైఎస్ జగన్ కు సెక్యూరిటీ ఇచ్చారు. రోడ్ షో అని, రోడ్ ను బ్లాక్ చేస్తామని మేము ఎక్కడ చెప్పలేదు. హెలికాప్టర్ మీద వస్తె అనుమతి పరిశీలిస్తామని పోలీసులు చెపుతున్నారు. వైఎస్ జగన్ ఎలా రావాలో ఈ ప్రభుత్వం మే నిర్ణయిస్తుందా. గతంలో జగన్ పర్యటనకు హెలికాప్టర్ కు అనుమతి ఇవ్వలేదు. చంద్రబాబు పర్యటనలో ఎంతమందిని చంపిన అనుమతి ఉంటుంది. 14 ఏళ్లలో ఎక్కడ జగన్ పర్యటనలో ఒక చిన్న సంఘటన జరగలేదు. ఎక్కడో తమిళనాడులో జరిగిన సంఘటనను బూచి గా చూపి అనుమతి ఇవ్వలేము అంటున్నారు. 2027 లో మళ్ళీ గోదావరి పుష్కరాలు ఉన్నాయి. గతంలో చంద్రబాబు ప్రచార పిచ్చికి 29 మంది చనిపోయారు. చంద్రబాబు పుష్కరాల సమయంలో చంద్రబాబు పర్యటనను ఆపేస్తారా. పోలీసులు భద్రత నిరాకరిస్తే జగన్ మోహన్ రెడ్డి రావడం మానేస్తారా. పోలీసులను అనుమతి ఇవ్వాలని ఏనాడు అడగలేదు. కేవలం సెక్యూరిటీ ఇవ్వాలని మాత్రమే అడిగాము. ప్రజా సమస్యలు తెలుసుకొనేందుకు మీ పర్మిషన్ ఎవరికి కావాలి. ఇన్ని రోజులు హెలికాప్టర్ కు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు హెలికాప్టర్ మీద రావాలంటే నాకు చాలా అనుమాంగా ఉంది. ఇందులో ఏమైనా కుట్ర కోణం ఉందేమోనని నాకు అనుమానం ఉంది అని గుడివాడ అమర్నాథ్ తెలియజేసారు నాకే కాదు రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ నాయకులకు ఇదే అనుమానం ఉంది. రోడ్డు మార్గానే నర్సీపట్నం మెడికల్ కాలేజీ కి వెళ్తారు. ఎవరు అడ్డుకుంటారో చూస్తాం. మీరు భద్రత కల్పించకపోతే వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు భద్రత కల్పిస్తారు. మెడికల్ కాలేజీ లేదన్న తాగుబోతులు, తిరుగుబోతులు, పొగర బోతులకు సమాధానం చెప్పేందుకు వైఎస్ జగన్ వస్తున్నారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన ఉంటుందని ఈ నెల 3వ తేదీన లిఖితపూర్వకంగా పర్మిషన్ పెడితే నాలుగు రోజుల కాలయాపన తరువాత ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూడలేక ఈరోజు అనుమతులు లేవని కుంటుసాకులు చెబుతున్నారని విమర్శించ్చారు.

ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను వంచించి మోసగించి సంపద సృష్టిస్తావని చెప్పి ఆ సంపద సృష్టించక పోగా ప్రజల సంపదను కార్పోరేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టే ఈ కూటమి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది.ఇంత వ్యతిరేక ఉంది కాబట్టే జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో



ఎక్కడికి వెళ్ళినా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బ్రహ్మరథం పడుతున్నారని

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతంపై ఎటువంటి వివక్షత చూపిస్తున్నారో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఇక్కడ ఉన్న కోట్లాది రూపాయల విలువైన భూములను పప్పు బెల్లంలా పంచినట్టు ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేసే కార్యక్రమం గాని , స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయం గాని, పాయకరావుపేటలో ఏర్పాటు చేస్తున్న బల్క్ డ్రగ్ విషయంలో గానీ, ఇక్కడ ఉన్న ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి అమరావతి మీద ప్రేమతో ఈ ఉత్తరాంధ్ర ప్రాంతం మీద చవితి ప్రేమ చూపిస్తున్న విషయంలో గానీ ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రజలు ఈ కూటమి ప్రభుత్వంపై తీవ్రంమైన వ్యతిరేక చూపిస్తున్నారు. కాబట్టి మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఈనెల అక్టోబర్-9వ తేదీన మెడికల్ కాలేజీ పై వాస్తవాలను తెలియజేసేందుకే జగన్ గారు నర్సీపట్నం వస్తున్నారని ఆయన చెప్పారు. ఈకార్యక్రమంలో సమన్వయకర్తలు మళ్ళ విజయప్రసాద్ ,మొల్లి అప్పారావు,మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ ,చింతలపూడి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మూడు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు

**విశాఖపట్టణం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముంది. ఏపీలోని విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ,గుంటూరు, పల్నాడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# వైఎస్ఆర్సిపి వార్డు అధ్యక్షులకు ఘన సన్మానం



**కూర్మన్నపాలెం, గాజువాక, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి గాంధీ బొమ్మ దగ్గర కళింగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 87వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బొడ్డ గోవింద ను సాలువాతో పూల బొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ వార్డ్ లోని వైయస్సార్ పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తానని, రాబోయే కార్పొరేషన్ ఎలక్షన్ లో వైసీపీ జెండా ఎగిరే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోవిందకు మరిన్ని పదవులు రావాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని పార్టీను ముందు కు నడిపి పార్టీ బలోపేతం చేయాలని, పదవులకు వన్నె తేవాలని కోరారు. ప్రగడ శ్రీనివాస్, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, గోనప సన్యాసినాయుడు, బొడ్డ సన్యాసిరావు,బడగల రాము, ప్రగడ శంకర్రావు , బొడ్డ వెంకట సూరి,కె.వి నారాయణ, పూడి శ్రీనివాస్,గున్న రామారావు, దాకా వర కృష్ణ, ప్రగడ అప్పలనాయుడు, జల్లు రమణ, బడ్డ తాత , మార్పు ప్రకాష్ , బొడ్డ సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతిస్తే అడ్డుకుంటా

## : డిప్యూటీ మేయర్



**పెదగంట్యాడ, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ సమీపంలో అదాని సిమెంట్ గ్రైండింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే 64వ వార్డు కార్పొరేటర్ గా, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా తాను అడ్డుకుంటానని దల్లి గోవిందరెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే గంగవరం పోర్టు వలన పరిసర ప్రాంతాలు తీవ్ర వాయు కాలుష్యంతో ప్రభావితం అయ్యాయని అన్నారు. దానివల్ల స్థానికులు కిడ్నీ, లివర్, శ్వాస కోస ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లారీల రాకపోకలతో రోడ్లు ధ్వంసం అయ్యాయన్నారు. గంగవరం పోర్టు వలన స్థానికులకు ఒరిగిందేమీ లేదన్నారు. పోర్టుకు తోడు సిమెంట్ గ్రైండింగ్ ఫ్యాక్టరీ పెడితే స్థానికులు జీవించే పరిస్థితులు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే గ్రైండింగ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఆయన వినతి పత్రాలు అందజేశారు.

# చినుకు పడితే చిత్తడే...





**తగరపువలస, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** చిన్న చిన్న తేలికపాటి వర్షాలకు కూడా రోడ్లన్నీ జలమయమై చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడికి అక్కడ డ్రైనేజీలు లో నీటిపారుదల జరగక స్థంభించడం వల్ల నీరు నిల్వ ఉండడంతో రోడ్లమీద ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు, స్కూల్ పిల్లలు నానా అవస్థలు పడుతూ ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తున్నారని వాహనాదారులు వాపోతున్నారు. ఇకనైనా ఈ పరిస్థితినిచక్కదిదాకపోతే బారివర్షాలకు పరిస్థితి చాలా ఇబ్బందిగా మారవచ్చు.

# మట్టితోలకాలు నిలిపివేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్

**అచ్చుతాపురం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో గత కొన్ని రోజులుగా అచ్చన్నసెరుగులో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న విషయంపై అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందనలో ఫిర్యాదు చేయడమైనది ఈ ఫిర్యాదుపై సంబంధించిన అధికారులు వచ్చే ఎంక్వైరీ చేశారు ఈ ఫిర్యాదు సంబంధించిన అధికారులు ఎంక్వైరీ చేశారు అనాధకారంగా తరలిస్తున్న మట్టిని వృధా చేయాలని స్థానిక అధికారులకు నివేదన అందజేశారు దీంతో అచ్చన్న చెరువులో ఉన్న మిషన్ లను సోమవారం సాయంత్రం అచ్చన్న చెరువు నుండి తీసుకువెళ్లిపోయారు మా గ్రామం మట్టిని కాపాడిన మా గ్రామంలో కర్రి సాయికి అభివందనం తెలియజేశారు. కొద్దిరోజుల నుండి ఎర్రవరం గ్రామంలో అచ్చన్న చెరువుల్లో అక్రమంగా మట్టి మాఫియా జరుగుతుంది గ్రామంలో ఉన్న యువకులు ఒకరోజు రాత్రి ఆపేశారు యువకులును భయపించి తర్వాత గ్రావెల్ యధావిధిగా తరలిస్తుంటే టిడిపి నేత కర్రీ సాయి లారీలు అడ్డుకున్నారు గాని చెరువులో ఉన్న పొక్లేన్ మాత్రం ఎంత జరిగిన అక్కడే ఉంచారు కర్రీ సాయి ఫిర్యాదు మేరకు సోమవారం అక్కడినుండి తరలించారు కర్రీ



సాయిపై అధికార పార్టీ నాయకులు కేసులు పెట్టి ఎన్నో కేసులు పెట్టి బెదిరించిన కూడా నిలకడకంగా ఒంటరిగా ఉండి దేనికి భయపడకుండా పట్టుదలతో ఉండి గ్రామ సంపదను బయట వారు దోచేస్తున్నారని దీనిపై కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసి అధికారులతో చర్చించి లారీలను వెనక్కి పంపించారు. తన పాత్ర ఎంతో ఫలించింది ఆనందంలో కర్రి సాయికి గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు మహిళలు అన్ని పార్టీ నాయకులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈ 9న జగన్ పర్యటనను జయప్రదం చేయండి



**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఈనెల 9న అనకాపల్లి పర్యటనకు రానున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు బూరె బాబురావు తెలిపారు. జగన్ పర్యటనను వైసిపి శ్రేణులంతా జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోరకు కూటమి ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పరిపాలనలో పేదవాడికి వైద్యం,విద్య అందకుండా వారి తాబేదారులకి పి.పి.పి విధానంలో రాష్ట్రంలో ఉన్న కొన్ని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేసిన నేపథ్యంలో జగన్ పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం దగ్గర భీమ బోయినపాలెంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శన చేయటకు వస్తున్న సందర్భంలో ప్రజలు అందరూ జగన్ మోహన్ రెడ్డికి మద్దత్తుగా ప్రజలు నిలవాలన్నారు. దేవరాపల్లి మండలంలో ఉన్న మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు,మండల పరిషత్ ఉపాధ్యక్షులు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,మాజీ కోపరేటివ్ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.

## తారువలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ గ్రామంలో జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ రైతులతో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన గురించి మాట్లాడి పశువులకు గాలికుంటు వ్యాధి శోకకుండా నివారించే విధంగా ప్రతి రైతు తమ పశు వులకు వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలన్నరు. దీనివలన గాలికుంటు వ్యాధి నుంచి రక్షించుకోవచ్చునన్నారు. ప్రతి రైతు ముందుకు వచ్చి తమ పశువులకు వ్యాధి నిరోధక శక్తి పెంచుకునే దిశలో ఈ టీకా వేయించుకోవాలని సూచించారు. ఈ సీజన్లో పశువుల జాగ్రత్త పట్ల రైతులు



అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్. గోవిందా బి. దేవుడు కె. శివ. గ్రామ రైతులు, వెటర్నరీ సిబ్బంది ఎల్. ఆదర్శ నాయుడు ఎం. బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చర్చి స్థలాలపై ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించిన రెవెన్యూ అధికారులు





**నర్సీపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ నందు గల స్థలాలపై( పి జి ఆర్ ఎస్) . ప్రజా ఫిర్యాదులు వేదికలో లో ఆర్డీవో వివి రమణకు ఉడతపల్లి జానకిరామ్. సిబిఎం కాంపౌండ్ లో ఉన్న స్థలాలలు పూర్వం కెనెడియన్ బాప్టిస్ట్ మిషన్ వారికి కి సంబంధించిన వ్యక్తులవని నర్సీపట్నంలో కొంతమంది దొంగ పత్రాలు సృష్టించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాటిని పూర్తిస్థాయి విచారణ చేసి వాటిని రద్దు పరచాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం నర్సీపట్నం ఎమ్మార్వో ఎల్ రామారావు. ఆర్ ఐ నాయుడు. సర్వేయర్ వెంకటేశ్వరరావు వీఆర్వో లు కుమార్. నాయుడు తన బృందంతో కలిసి సిబిఎం కాంపౌండ్ స్థలాలలో విచారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులు వేదికకు వచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నిర్వహిస్తున్నామని చర్చి ల కు సంబంధించి అన్ని డాక్యుమెంట్స్. ఆధారాలతో ఇవ్వాలని మరియు గృహాలు నిర్మించుకున్న ప్రతి ఒక్కరివి ఖాళీగా ఉన్నస్థలాలు కు సంబంధించి తమ హక్కు పత్రాలు లింకులతో సహా ఇవ్వాలని తెలిపారు. త్వరలో డిజిటల్ సర్వే చేస్తామని అన్నారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చికి సంబంధించి పూర్తిస్థాయి విశారణ త్వరలో చేస్తామని తెలిపారు.

## మార్కెట్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని హొల్ సేల్ కూరగాయల మార్కెట్ వద్ద ట్రాఫిక్ సమస్యల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. రోడ్డుపై కూరగాయలు అమ్మకాలు చేయకుండా, వారికి కేటాయించిన స్థలంలోనే విక్రయాలు నిర్వహించాలని సూచించినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ప్రతిరోజూ హొల్సేల్ మార్కెట్ రోడ్డుపైన నిర్వహించడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్టు మంగళవారం ఎస్ ఐ తెలిపారు.

# గరిసింగిలో స్మార్ట్ కార్డులు పంపిణీ



**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని గరిసింగి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. టీడీపీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి శరకాన సూర్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు కొట్టాడ అప్పలనాయుడు, కార్యదర్శి గంధం రామ శంకర్, యూత్ అధ్యక్షులు అల్లం విశ్వనాథం ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ కార్డుల వలన లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్కరూ భద్రత పరుచుకోవాలని కోరారు. పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలకు మంగళవారం విస్తృతంగా పంపిణీ కార్యక్రమం జరిగింది.

## పాడి రైతులకు పశువుల దాణా బేసన్లు పంపిణీ



**దేవరాపల్లి, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి గ్రామంలో విశాఖ డైరీ 1 సెంటర్ వద్ద పాడి రైతులకు పశువులకు దాన పెట్టే బేషనులు పంపిణీ చేశారు. మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. విశాఖ డైరీ సంస్థ డైరెక్టర్ ఎస్. గంగాధర్, మేనేజర్, డైరీ సూపర్వైజర్, విశాఖ డైరీ సంస్థ ప్రెసిడెంట్ కిల్లి గోవింద చేతుల మీదుగా పాలు సరఫరా చేసిన రైతాంగానికి పశువుల దాన బేసిన్లు పంపిణీ చేశారు. విశాఖ డైరీకి పాలు సరఫరా చేసిన రైతులందరికీ సంస్థ అండగా ఉంటుందని పాల సొసైటీ అధ్యక్షులు కిల్లి గోవింద తెలిపారు. రైతులందరికీ భేషన్లు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చమ్మచింత మహిళా శక్తి ఆధ్వర్యంలో అగరబత్తుల తయారీ



**నర్సీపట్నం, అక్టోబర్ 7, మేజర్‌న్యూస్:** నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో శ్రీనల్లకొండమ్మ పండుగ సందర్భంగా చమ్మచింత మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తులను తయారు చేశారు. ఈ అగరబత్తుల ప్రొడెక్ట్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఈ ప్రోడక్ట్ ను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తుల తయారు చేసి పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వపరంగా వీరికి అవసరమైన రుణాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చమ్మచింత శ్రేయోభిలాషి నానాజీ, ఆలయ ధర్మకర్త కూనిశెట్టి జోగురాజు, మహిళలు అనూష, సుజాత, తులసి, ధనలక్ష్మీ, మేరీ తదితరులు పాల్గన్నారు